నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 3-4-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:190 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

కప్పు తెచ్చారు
ఆటల మొనగాళ్ళు
విశ్వంలో మనం.
మార్పు సహజం
జపాన్ లో రాజరికం
తిరోగమనం.
రంగుల హోలీ
నగరం పూలవనం
సింగడి నవ్వు.
ధన కుబేరం
దర్జాల ఆసుపత్రి
పేదకు దూరం
శ్రమ ఫలితం
నయాజీవన వ్యయం
అప్పుల కూపం

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాలు

సన్న బియ్యం ఒకదిక్కు
పంపిణీతో సంబరం !
పంటలెండి మరోదిక్కు
మండుతున్నది అంబరం !
ప్రతిష్టాత్మకంగ ప్రభుత
చేపట్టితే పంపిణీ !
ప్రజలంతా క్యూ కట్టి
తీసుకొనిరి ఒంపుకొనీ

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

–కేంద్రానికి రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ..

హైదరాబాద్, ఏప్రిల్ 2: బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీ కి వచ్చామని, తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్రంలోని మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ బిల్లును ఆమోదించకపోతే 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు.ఇక ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు.

విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెం బ్లీ,ఆమోదించిన . బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదించి.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేటి ఉదయం బీసీల పోరు గర్జన ప్రారంభమైంది..

ఈ గర్జనలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా ఆ పని చేశామని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా లెక్క తేలాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టి తీసుకొచ్చామని అన్నారు. జనాభా తెలియకపోతే రిజర్వేషన్లు ఇచ్చేందుకు లేదని కోర్టులే చెప్పాయని తెలిపారు. దీంతో జనగణనతో పాటు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. దానికి అనుగుణంగా సర్వే చేసి బీసీల లెక్కలు తేల్చామన్నారు..

ఈ లెక్కల ప్రకారం బిసి వాటాకు అనుగుణంగా నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల గొంత వినిపించేందుకే ఢిల్లీలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు.

బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిని సౌజ్యతలో కోరుతున్నామని, ఈ బిల్లును ఆమోదించకుంటే బిసిలతో కలసి ఎర్రకోటపై తమ జెండాఎగుంవేస్తామని అన్నారు.. ఇప్పుడు రిజర్వేషన్ ల కోసం ఢిల్లీలో పోరు చేస్తున్నామని, ఇక భవిష్యత్ లో గల్లీ పోరుకు సిద్ధమవుతామని రేవంత్ తేల్చి చెప్పారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ ధర్నాలో 12 బీసీ సంఘాలకు చెందిన సుమారు1500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే బీసీల పోరు గర్జనకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు.. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సహా బీసీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్కు చెందిన బీసీ నేతలు కూడా ధర్నాలో పాలు పంచుకున్నారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్ సి పి శరద్ పవార్ గ్రూప్ ఎంపి సుప్రియా సూలే తో పాలు 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బిసిలకు సంఘీభావం ప్రకటించారు.

లోక్ సభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు .. వాడివేడిగా చర్చ..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:వక్ఫ్ బిల్లులో సవరణలు చేయకపోతే భవిష్యత్ లో పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్ దే అంటారని అన్నారు పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు . నేడు చారిత్రాత్మక వక్ఫ్ సవరణ బిల్లును మంత్రి కిరణ్ రిజిజు బిల్లును లోక్ సభ ముందుంచారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి నిప్పులు చెరిగారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్, విమానాశ్రయ భూములను వక్ఫ్ ఇచ్చేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్‌ని వక్ఫ్ స్వాధీనం చేసుకోవడాన్ని ఆపేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టానికి చేసిన మార్పులు ఇతర చట్టాల కన్నా అధిక ప్రభావం చూపించినందున వక్ఫ్ బిల్లుకు కొత్త సవరణలు అవసరమని రిజిజు అన్నారు.

ఈ బిల్లు వల్ల ముస్లింలకు వచ్చే నష్టమేమీ లేదని, ఈ బిల్లును వ్యతిరేకిస్తున్న వారు తెలుసుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతమయ్యేవని అన్నారు. 123 ఆస్తుల్ని కాంగ్రెస్ వక్ఫ్ బోర్డుకు కట్టబెట్టిందని చెప్పారు. వక్ఫ్ చట్టంలోని లోపాలు అనేక ఉల్లంఘనలకు కారణమైందని అన్నారు. ఈ బిల్లు పేద ముస్లింలు, పిల్లలు, మహిళలకు ప్రయోజనాలు చేకూరుస్తుందని, వక్ఫ్ బోర్డు కింద ఆస్తుల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారిస్తుందని కిరణ్ రిజిజు వెల్లడించారు.

1970 నుండి ఢిల్లీలో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులకు సంబంధించిన కేసులు నడుస్తున్నాయని, ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది, ఈ కేసు కోర్టులో ఉంది, అప్పటి యూపీఏ ప్రభుత్వం 123 ఆస్తుల్ని డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కిరణ్ రిజిజు అన్నారు. ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టకపోతే, మనం కూర్చున్న పార్లమెంట్ కూడా వక్ఫ్ ఆస్తిగా క్లెయిమ్ చేస్తారని అన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి రాకుంటే మిగతా ఆస్తుల్ని కూడా వక్ఫ్ బోర్డుకు అప్పగించేవారని ఆయన చెప్పారు.

రాజ్యసభలో రేపు..

ఇక రేపు రాజ్యసభలో బిల్లుపై చర్చ కొనసాగుతుంది. ప్రతీ సభలో చర్చించడానికి 8 గంటలు కేటాయించారు. తొలిసారిగా 1954లో "వక్ఫ్ చట్టాన్ని" పార్లమెంట్ ఆమోదించింది. ఆ తర్వాత ఈ చట్టాన్ని రద్దు చేసి, వక్ఫ్ బోర్డుకు మరిన్ని అధికారాలు ఇస్తూ 1995లో కొత్త వక్ఫ్ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఏ ఆస్తినైనా "వక్ఫ్ ఆస్తులు"గా ప్రకటించే అపరిమిత అధికారాలను వక్ఫ్ బోర్డులకు కట్టబెడుతూ 2013లో మరోసారి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది.

ప్రస్తుతం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు 2025ని "యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ , ఎంపవర్ మెంట్, ఎఫీసియన్సీ, అండ్ డెవలప్మెంట్ (ఉమీద్) బిల్లు"గా పిలుస్తారు. ప్రస్తుతం దేశం మొత్తం 30 వక్ఫ్ బోర్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 9.4 లక్షల ఎకరాలు ఉన్నాయి.

డిజిటలైజేషన్, సమర్థవంతంగా జమా ఖర్చుల నిర్వహణ, పారదర్శకతను పెంపొందించడం, అక్రమంగా ఆక్రమించిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు న్యాయ, చట్టపరమైన వ్యవస్థలను రూపొందించడం లాంటి సంస్కరణలను ఈ చట్టంలో ప్రవేశపెడుతున్నారు. ఈ బిల్లును గతేడాది వర్షాలకు సమావేశాలకు ముందు ఈ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చారు, అయితే విపక్షాలు అభ్యంతరం తెలపడంతో దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపించింది. జేపీసీ 14 సవరణలను ఆమోదించింది. విపక్షాలు ప్రతిపాదించిన 44 సవరణలు తిరస్కరించింది.

అయితే, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడాన్ని తప్పనిసరి చేయడం ద్వారా సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ , రాష్ట్ర వక్ఫ్ బోర్డుల కూర్పును మార్చాలనే ప్రతిపాదన వివాదాస్పదమైంది. ఇది స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని విమర్శిస్తున్నారు. ఇన్నాళ్లు ఏదైనా ఒక ఆస్తి వక్ఫ్ దే అని వక్ఫ్ బోర్డు క్లెయిమ్ చేసేది, దీని వల్ల చాలా ప్రాంతాల్లో వివాదాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు కొత్త చట్టం ద్వారా యాజమాన్య హక్కులను రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారి నిర్ణయిస్తారు. బిల్లు ప్రకారం, జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. చెప్పాలంటే, వివాదాల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం.

ఈ బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి.. రెండు సభలోలోనూ బిల్లును అడ్డుకోవాలని ఇప్పటికే విపక్షాలు నిర్ణయించాయి.

హెచ్ సి యు విద్యార్థులపై విరిగిన లాఠీ .. క్యాంపస్ లో టెన్షన్..

హైదరాబాద్, ఏప్రిల్ 2: కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) వద్ద విద్యార్థులు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై నేడు పోలీసులు లాఠీచార్జీ చేశారు.. హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, వర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా చేయడంతో పాటు విద్యార్థులను బయటకు పోనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు.

దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్యాంపస్‌లో విద్యార్థులు, ప్రొఫెసర్లు నిరసనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై లాఠీఛార్జ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తున్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ వారు నిరసనలు తెలుపుతున్నారు. దాంతో పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు, విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు. పచ్చని అడవిని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు.

శాంతి చర్చలకు సిద్ధం.. కేంద్రానికి మావోయిస్టుల లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: వరుసగా ఎదురుదెబ్బలు తింటున్న మావోయిస్టులు తాజాగా శాంతిచర్చలు ప్రతిపాదనతో ముందుకొస్తున్నారు. ఈ మేరకు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు.

తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

మూఢనమ్మకాలతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకోవద్దు : ఎస్ఐ మహిపాల్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 2:మంత్రాలు.. తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, మూఢ నమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి సూచించారు. మూఢ నమ్మకాలపై ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, మూఢ నమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు.

ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రికి వెళ్లి చూపించు కోవాలని, ఈ రోజుల్లో ఆసుపత్రులలో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందని ఎస్ మహిపాల్ రెడ్డి తెలిపారు. లేనిపోని మూఢనమ్మకాలతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకొని కొట్టుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు. ఆశ, భయం, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు. ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలను గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారుక్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు. ఆన్‌లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు. చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు. ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖ సాగరంలో ముంచొద్దని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలన్నారు. మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాసుందర్, కనకయ్య, ప్రసాద్, ప్రకాష్, బిక్షపతి, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో తెలంగాణ మంత్రి పొంగులేటి

నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 2 : నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని భ్రమరాంబక మల్లికార్జున స్వామి అమ్మవారిలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మంత్రి దంపతులకు కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు అర్చక వేదపండితులు ఆలయ సంప్రదాయంలో భాగంగా స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జునస్వామి వారికి విశేష రుద్రాభిషేకం, శ్రీ భ్రమరాంబదేవికి విశేష కుంకుమార్చనతో పాటు విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ సంప్రదాయంలో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు అర్చక వేదపండితులు వేదాశీర్వచనాలు పల్లించగా, కార్యనిర్వహణాధికారి స్వామివార్ల శేషవస్త్రాలను, స్వామివార్ల జ్ఞాపిక, ప్రసాదములనిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్- ఎమ్మెల్యే గండ్ర

వరంగల్, ఏప్రిల్ 2బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, గౌడ సంఘం నేతలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కులం, మతం, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.

సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే చెప్పారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఉదయ సాహితి - తెలంగాణ
సంయుక్త ఆధ్వర్యంలో ....

ఉదయ సాహితి తెలంగాణ

04 ఏప్రిల్, 2025 శుక్రవారం సాయంత్రం 6 గం॥లకు

రవీంద్ర భారతి సమావేశ మందిరం, మెయిన్ బంజారా, హైదరాబాద్

కళా మాధవి గారి నవ్వండిహే
బాలల హాస్యనాటికల సంపుటి ఆవిష్కరణ సభ

సభాధ్యక్షులు : శ్రీ దాస్యం విజయభాస్కర్ గారు
ప్రముఖ రాష్ట్రపతి పురస్కార గ్రహీత, రాష్ట్ర సేవాధ్యక్షులు, ఉదయ సాహితి-తెలంగాణ

ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త: శ్రీ భైరవ దేవదాస్ గారు
సంపాదకులు, నేటినిజం దినపత్రిక

విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ గారు
సంపాదకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

పుస్తక సమీక్షకు : డా॥ ఉప్పులూరి శ్రీరామచంద్ర మూర్తి గారు
రచయిత & విశ్రాంత

కీలక అతిథి : డా॥ కొండపల్లి నీహారిణి గారు
ప్రముఖ కవయిత్రి, సంపాదకురాలు, తపతి అంతర్జాతీయ సాహిత్య సంపాదకురాలు

ఆత్మీయ అతిథులు : డా॥ కొమాండూరి అరుంధతి గారు
సీనియర్ పాత్రికేయురాలు, గాయనిమణి.

శ్రీమతి బి. సువర్చలా గారు

స్వాగత పలుకులు : డా॥ సమ్మెట విజయ గారు
ప్రముఖ కవయిత్రి

సాహిత్యాభిమానులందరికీ సాదర స్వాగతం!

ఆహ్వానించేవారు : తుంబి వెంకట రమణాచార్యులు
రాష్ట్ర కోశాధికారి, ఉదయ సాహితి-తెలంగాణ

మంజీరా రచయితల సంఘం

సాహిత్య సభ

ప్రజాకవి, కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు
డా॥ నందిని సిధారెడ్డి కథా సంపుటి

'బందారం కథలు'

ఆవిష్కరణ సభ

ఆహ్వానం : ఎన్. భగవాన్ రెడ్డి గారు (రచయిత)
సభాధ్యక్షత : కె. రంగాచారి గారు (మురళం అధ్యక్షులు)
ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్త : కె. శ్రీనివాస్ గారు (ప్రముఖ పత్రికా సంపాదకులు)
ఆత్మీయ అతిథి : దేశపతి శ్రీనివాస్ గారు (MLC, ప్రముఖ గాయకులు)
పుస్తక సమీక్ష : డా॥ వి. శంకర్ గారు (కవి, రచయిత)
ఆత్మీయ సందేశాలు : 1. డా॥ జైదల అంజయ్య గారు (కవి, రచయిత)
2. డా॥ పాన్నాల బాలయ్య గారు (కవి, రచయిత)
సమన్వయం : డా॥ సిద్దెంకి యాదగిరి (మురళం ప్రధాన కార్యదర్శి)
వందన సమర్పణ : అలాజ్ పూర్ శ్రీనివాస్ (మురళం ఉపాధ్యక్షుడు)

తేది : 08-04-2025, మంగళవారం సా॥ గం॥ 4.30 ని॥లకు
స్థలం : ప్రెస్‌క్లబ్, సిద్దిపేట

అందరూ రండి..!

ఆహ్వాన పత్రిక

సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ (SSSSS)
ఆధ్వర్యంలో...

ఉగాది, రమజాన్ పండుగలు పురస్కరించుకొని సుభ సందర్భంగా...

అలాయ్ బలాయ్ కవుల ఆత్మీయ కలయిక
కవి సమ్మేళనం, అంశం : ప్రపంచశాంతి

వేదిక : త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.
తేది : 5-04-2025 శనివారం రోజున సాయంత్రం : 4.00 గం॥ల నుండి

సభాధ్యక్షులు : మొహమ్మద్ అబ్దుల్ రషీద్, తెలుగు రచయిత, అనువాదకులు, కవి
ఉగాది ప్రాశస్తం : శ్రీ దైవజ్ఞ శర్మ సంభ్యాజ్ఞాస్త నివ్వనులు
పవిత్ర రమజాన్ ప్రవచనాలు : శ్రీ అబ్దుల్ వహీద్, ప్రముఖ గజల్ కవి, రచయిత

ముఖ్య అతిథులు :
శ్రీ నాళేశ్వరం శంకరం గారు - ప్రముఖ వక్త విమర్శకులు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు
శ్రీ ఆచార్య టి. గౌరి శంకర్ గారు - పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్
శ్రీ కళా రత్న బక్కి కృష్ణ గారు - ప్రముఖ రచయిత, కవి, సినీ గేయ రచయిత, సోషల్ యాక్టివిస్ట్

ప్రముఖ ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి
శ్రీ మానశ్రీ మల్లిక్ గారు - ప్రముఖ సినీ గేయ రచయిత
శ్రీ సాధనాల వెంకటస్వామి నాయుడు గారు - సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత
శ్రీ విడి రాజగోపాల్ గారు - ప్రముఖ రచయిత, కవి
శ్రీ గిడుగు కాంతి కృష్ణ గారు - గేయ రచయిత, సినీ నిర్మాత ప్రముఖ యాక్టివిస్ట్
శ్రీ రాధా కుసుమ గారు - కుసుమ ధర్మన్న పీఠం చైర్మన్ ప్రముఖ రచయిత్రి, కవయిత్రి

సాంగీత పలుకులు : శ్రీ మోటూరి నారాయణరావు - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
కవి సమ్మేళనం : నిర్వహణ
1. శ్రీ మహమ్మద్

నేటినిజం
సాహితీ కెరటాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: భైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 3-4-2025

కన్నీటి వలస

పుట్ల కొద్దీ దుఃఖ నదులు పారుతున్నా...
రంగులద్దుకున్న ఏ గోడకూ చెమ్మ
తగలట్లేదు..?!
అన్నీ స్పర్శ కోల్పోయిన జీవితాలే.!
ఏళ్లుగా అదే వంచనల బోడబాయి
అంచుల్లో
నమ్మకాల బొక్కెనలు వేలాడ
దీసుకుంటూ...
ఎవరు తోడినా ఊటలున్నంత వరకే తడి-
రేపటి ఆశల అంగవస్త్రాన్ని చుట్టేసి
కొత్త జీవితాల్ని కౌగిలించడమా ...!?
కుదువ బెట్టుకున్న తలకాయల్ని
విడిపించుకునేదెప్పుడు?
జల్లెడ పట్టీ..జల్లెడ పట్టి..
చెరిగేస్తున్న చేతుల్లో
ఉత్త పొట్టేకదా బతుకులు...!.
చూపులు దొరికినప్పుడు కదా
దారులు మనవని తెలిసేది?
గంతలు కట్టిన గానుగెద్దోలె
ఇంకా ఎడతెగని పల్లకీల మోత !
ఎవరి ప్రయాణం.?ఎవరికి బరువు?.
భుజాలు ముట్టుకు చూసినప్పుడు కదా
గాయాల తాలూకు నొప్పి తెలిసేది!
ప్రవాహల దృశ్యాలకి ఎప్పుడో
అడ్డుకట్టలు..
చూపుల తలుపు ఎత్తినపుడు కదా
పారేది ఎటువైపో తెలిసేది -!
మనసు బెడ్డల్ని రాల్చుకున్నప్పుడు
కదా
కొత్త తోవల దృశ్యపరిమళం
ఏమన్న
మూటగట్టేది....?!.
అలల మీద తేలిపోయే
ఆకాంక్షలపక్షి రెక్కల టపటపలు..
అదేపనిగా...ఇంకా...ఇంకా...
కన్నీటి వలసల నడుమ
ఆనవాళ్లు కోల్పోయిన
బతుకు చిత్రాల్ని సవరించుకుంటూ
దేహాల ప్రయాణం...!!.

-మోతుకూరి అశోక్ కుమార్
9247380976

నిషేధం ఏ గ్రంథాన్నైనా చదవిస్తుంది.

'నిషేధించిన పుస్తకం ఏదైనా అది చదవదగినదే' అన్నాడు ఐజాక్ అసిమోవ్ అనే గొప్ప విమర్శకుడు. (any book worth banning is a book worth reading). 'కాల్చివేయబడిన ప్రతి గ్రంథమూ ప్రపంచానికి వెలుగునిస్తుంది', అన్నాడు రాఫ్ ఓల్టో. ఇలాంటి ప్రముఖులు ఎందరో ఎన్నో గొప్ప వాక్యాలు చెప్పినా పుస్తకాలపై నిషేధం శతాబ్దాల తరబడి సాగుతూనే వుంది. దీనికి ముఖ్య కారణం ప్రసంగము మరియు సమాచారాన్ని అణచివేయడమే. 17వ శతాబ్దంలోనే అమెరికాలో పుస్తక నిషేధం ప్రారంభమై నేటికీ కొనసాగుతున్నది. థామస్ మార్టిన్ అనే రచయిత 1637లో రాసిన 'న్యూఇంగ్లీష్ కెనాన్'అనే పుస్తకం మొట్ట మొదటిసారి ప్యూరిటన్ ప్రభుత్వం చే నిషేధానికి గురైనదిగా పరిగణించబడుతున్నది. చరిత్రలో ఒకప్పుడు అత్యంత వివాదాస్పదమైన పుస్తకాలు నేడు 'క్లాసిక్స్' గా గుర్తించబడుతున్నాయి అంటే ఈ నిషేధాలు సమర్థవంతమైనవి గాక, మతపరమైనవి గానూ, ప్రభుత్వవ్యతిరేకపరమైనవిగాను, సాంఘిక, సాంస్కృతిక వివాదపరమైనవిగాను ఆ నాటి పరిస్థితులను బట్టి అవి సమాజానికి ఉపయోగపడినా నిషేధానికి గురిఅయ్యేవి. గత కాలంలో నిషేధానికి గురియైన వాటిల్లో బైబిల్, షేక్స్ ఫియర్ రచనలు కూడా వున్నాయి. షేక్స్ ఫియర్ నాటకం ' కింగ్ లియర్ ' ను 1820 వరకు ఆడకుండా కింగ్ జార్జ్ 3, నిషేధించాడు. కాలక్రమంలో కొన్నిసార్లు కొన్ని పుస్తకాలపై నిషేధాలు కూడా ఎత్తివేయబడ్డాయి. ఇదివరకు చెప్పినట్లు వీటికి కారణాలు అనేకములు. ఆయా కాలాల ప్రభుత్వాలు, అధికారులు, మంచి సలహాలను పొందటము ఇష్టము లేకపోవడం వల్లను, శక్తివంతమైన ప్రభుత్వేతర వ్యక్తుల ప్రయత్నాలవల్ల కూడా పుస్తకాల నిషేధానికి దారులు తీసినవి. ప్రారంభ ఉదాహరణలు చెప్పుకోవాలంటే థామస్ మార్టన్ రచించిన న్యూ ఇంగ్లీష్ కెనాన్(1637), విలియమ్ పిన్ చాన్ రచించిన (1650) 'ది మెరిటోరియస్ ప్రయిఫ్ ఆఫ్ అవర్ రిడెంప్షన్, జాన్ ఎలియట్ (1659) రాసిన 'ది క్రిష్టియన్ కామన్ వెల్త్' , ఈ విధమైన పుస్తక నిషేధాలు 17 వ శతాబ్దంలో ప్రారంభమై 18, 19వ శతాబ్దం దాకా కొనసాగినవి. ' అంకుల్ టామ్స్ క్యాబిన్ ' అనే (1852) నవల అప్పట్లో అంతర్జాతీయంగా అత్యధికంగా అమ్ముడుబోయినది. కల్పిత ప్రచురణలకు ప్రతిస్పంధనగా ప్రసిద్ధి కెక్కిన ఈ నవల బానిసత్వ క్రూరత్వాలను బయట పెట్టినందున ఆమెరికా సౌత్ లో విస్తృతంగా నిషేధించబడినది. నిషేధించబడిన పుస్తకాల సూచిక (ఇండెక్స్ లిబ్రోరం ప్రొహిబిటోరం) యొక్క మూలం 1520 నాటిది. 1517లో మార్టిన్ లూథర్ తిరుగుబాటు తరువాత 1544 లో పారిస్ యూనివర్శిటీ శాస్త్రవేత్త మొదటి ముద్రణ నిషేధిత పుస్తకాల సూచిక ప్రచురించారు. ఆ తరువాత ప్రతి రెండు సంవత్సరాల వ్యవధి లోనూ సూచిక ప్రచురణలు జరిగినవి. 15వ శతాబ్దాంతంలో ప్రారంభం నుండి ఇండెక్స్ సమాజం పుస్తకాల నిషేధాన్ని నిర్వహించినది. ఇలా ఇండెక్స్ లిబ్రోరం ప్రొహిబిటోరం (1600--1966) జెనీవా 2002 సంపుటిలో సుమారు 3000 మంది రచయితల జీవితచరిత్ర సమాచారాన్ని, 5000కు పైగా నిషేధించబడిన పుస్తకాలకు సంబంధించిన ' 'ఎడిటియోప్రిన్సెప్స్' (తాత్కాలికమైన) వివరణ అందించింది. నిషేధానికి గురైన కొంతమంది సుప్రసిద్ధ రచయితల వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి....

'నా పుస్తకాలు నిషేధించినందుకు నేనెప్పుడూ చింతిస్తుంటాను. చాలాసార్లు నన్ను అత్యంత నిషేధిం పబడిన వ్యక్తిగా పిలుస్తారు. చాలా సార్లు నా పుస్తకాలను రెండు వాక్యాలు కూడా చదవని వ్యక్తులు నిషేధించారు'.. అంటాడు ప్రఖ్యాత అమెరికన్ రచయిత మాయా ఏంజిలో. ఇంకొక అమెరికన్ నవలా రచయిత, పులిట్జర్ బహుమతి గ్రహీత హార్పర్ లీ తన నవల 'టు కిల్ ఎ మాకింగ్ బర్డ్' గురించి చెబుతూ ఈ నవల 'అనైతికం' అని వినగానే నేను ఇప్పటి నుండి 1984 మధ్య సంవత్సరాలను లెక్కించవలసి వచ్చింది. ఎందుకంటే ధ్వంధ్వ ఆలోచనకు ఇంతకంటే మంచి ఉదాహరణ నాకు ఇంకా కనిపించలేదు. అయితే సమస్య మార్క్సిజమ్ కాదు, నిరక్షరాస్యత అని భావిస్తున్నాను " అన్నాడు. అలాగే ఇంకో ఆంగ్ల రచయిత టోనీ మారిసన్ అంటాడు ఇలా... ప్రజలపై సంభవించే కొన్ని రకాల గాయాలు చాలా లోతైనవి, క్రూరమైనవి. రచయితలు మాత్రమే అలాంటి గాయాలను అనువదించగలరు. దుఃఖాన్ని మార్చగలరు. నైతిక ఊహను పదును పెట్టగలరు" అంటాడు నిషేధాన్ని అడ్డుకొంటూ. పుస్తకాల నిషేధాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఒక గొప్ప సంఘటిత సంస్థ ఒకటి 1876 లో ALA (అమెరికన్ లైబ్రరీ అషోషియేషన్)గా నెలకొన్నది. దీని ముఖ్యోద్దేశం గ్రంథాలయాలను పటిష్ట పరచడం, ఛదివే స్వేచ్ఛను ప్రోత్సహించడం. ఈ సందర్భంగా సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి విలియం ఒ డగ్లస్ మాటలు (ది వన్ అన్ అమెరిఖన్ యాక్ట్, నీమన్ రిపోర్ట్స్, వాల్యూమ్ 7, నం.1, జనవరి, 1953 పేజీ 20) " స్వేచ్ఛా ఆలోచన, వాక్ స్వాతంత్ర్యాన్ని పరిమితం చేయడం, అన్ని విధ్వంసకర చర్యలలోకీ అత్యంత ప్రమాదకరమైనది. ఇది మనలని సులభంగా ఖండించగల ఏకైక వ్యతిరేక చర్య" అని శాసించాడు. ఇంకో సంస్థ UABB(యునైట్ ఎగైనెస్ట్ బుక్ బ్యాన్) సెన్సార్ షిప్ కు వ్యతిరేకంగా పోరాటం లో ఎన్నో సమయాలలో పాఠకులను కలిపి నిలబెట్టి వారిని శక్తివంతం చేసింది. మత ప్రాతిపదిన, అనేక సమూహాల మధ్య వున్న శత్రుత్వం, మత సమూహాల మధ్య ద్వేషం, దుష్ప్రవర్తన లాంటి విషయాలు భారతీయ శిక్షాస్మృతి లోని సెక్షన్ ని 153ం ప్రకారం శిక్షార్హం. ఐపీసీ 153ం మతం, జాతి, పుట్టిన ప్రదేశం, నివాసం, భాష మొదలగు వాటి ఆధారంగా శత్రుత్వాలు పెంచే చర్యలకు శిక్షలు విధిస్తుంది. భారతదేశంలో నిషేధించిన కొన్ని ముఖ్యమైన పుస్తకాలలో 'ది రామాయణ , 'రచయిత ఆబ్రే మీనన్. 'శివాజీ' బాంబే హైకోర్టు ప్రకారం... సామాజిక శత్రుత్వాన్ని ప్రోత్సహించే కాంటెంట్ ఉన్నందున నిషేధింపబడినది. స్టాన్లీ నోల్బెర్ట్ రాసిన 'నైన్ అవర్స్ టు రామా' నవలను గాంధీకి సరైన భద్రత కల్పించడంలో ప్రభుత్వ అసమర్థతను బహిర్గతం చేసినందుకు నిషేధానికి గురైనది. 'ప్రైస్ ఆఫ్ పవర్', 'పోలిష్టర్ ప్రిన్స్', 'లజ్జ' , ' సచ్ ఎ లాంగ్ జర్నీ 'హు కిల్డ్ గాంధీ' వంటి అనేక పుస్తకాలు నిషేధించబడ్డాయి కాంటెంట్ పరంగా.. ప్రపంచ వ్యాప్తంగా 'బ్యాన్డ్ బుక్ వీక్' పేరుతో 1982లో స్థాపించబడిన సంస్థ చదవటానికి స్వేచ్ఛకు మద్దతుగా మొత్తం పుస్తకసమాజాన్ని ఒక చోటకు చేర్చింది. censorship is a son of fear and father of ignorence'అంటారు లారీ హోల్స్ అండర్ సన్ అనే మహాశయుడు. తెలుగు భాషలో పుస్తకాలకు కూడా నిషేధం కొత్త ఏమీకాదు. 1911 లోనే బ్రిటిష్ ప్రభుత్వం శృంగార కావ్యాలపై అంక్షలు సంధించింది. వాటిలో' 'చంద్రలేఖా విలాపం' 'హంస వింశతి', శశాంక విజయం ' కొక్కోకం, రాత ప్రతులే చేతులు మారేవట. అశ్లీల సాహిత్యాన్ని అచ్చు వేస్తున్నారన్న అభియోగం మోపి కేసులు పెట్టేవారట. తెలుగు ప్రబంధాలలో ముఖ్యంగా శ్రీనాథుని పద్యాలలో అసభ్య పదాలున్నాయని బ్రిటిష్ ప్రభుత్వం నిలదీసిందని చెబుతారు. వాత్సాయన కామసూత్రాలను తెలుగులో అనువదించిన పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి ని కూడా 'ప్రాసిక్యూట్' చేసింది ప్రభుత్వం. 'అరేబియన్ నైట్స్' కథలను ఆంగ్లం నుండి తెలుగీకరించడంలో శృంగారం కొంత వికటించింది అంటారు. ఇంకా ఇలాంటి కొన్ని పుస్తకాలకు నిషేధం తప్పలేదు. అయితే 1947లో టంగుటూరి ప్రకాశం పదవిని చేపట్టినపుడు నిషేధం తొలగించి మళ్ళీ అచ్చు వేయించారు. ఇక ఉన్నవ లక్ష్మి నారాయణ వారి 'మాలపల్లి' నవల 1922లో రెండు భాగాలుగా ప్రచురింపబడినది. కాని 1923 ఏప్రెల్ లో నిషేధించారు. కారణాలు ఏవి అంటే ఇది కేవలం రాజకీయ నవల అని, నాటి బొల్షెవిక్ భావాలు న్నాయని, ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వం పై దాడి చేయించే విధంగా వుందని చెప్పినారు. నిషేధం తొలగించడం, మళ్ళీ విధించడం జరిగింది. తరువాత రెండుసార్లు ఈ నవలను కేంద్రసాహిత్య అకాడమీ వారు ప్రచురించారు. ఇలా అనేక ఉత్తమ గ్రంథాలను కూడా స్వ ప్రయోజనాల కోసం నిషేధించడం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తంతు. అందుకే ఏ పుస్తకాన్ని ఎక్కువ రోజులు నిషేధపు కోరలలో బంధించడం సాధ్యం కాదు. చదవడం అందరి హక్కు.

"EVERY BURNED BOOK ENLIGHTENS THE WORLD."

-మాయకుంట్ల నారాయణరెడ్డి
99896 86603

సమాజాన్ని హెచ్చరించే "లేఖావలోకనం"

పుస్తక సమీక్షలు

లేఖ,ఉత్తరం,జాబు అనేవి పర్యాయపదాలు. ప్రస్తుతం ఆధునికంగా అవన్నీ మరచిపోయి'లెటర్' అనే ఆంగ్ల పదం లో స్థిరపడిపోయాం. రాయబారాలు, సందే శాలు, వంటివి కూడా "లేఖలు' గానే పిలవబడతాయి. ప్రపంచంలో మొట్టమొదటి లేఖ క్రీస్తు పూర్వం మెసపటోమియా లో సెమిటిక్ లిపి లో రాయబడిరదని పరిశోధకుల అభిప్రాయం. లేఖా సాహిత్య విభాగం లో వివేకానందుడు , శరత్, నెహ్రూ లేఖలు ఎంతో ప్రాచుర్యం పొందినవి. "లేఖ రాయడం ఒక కళ . ఆత్మీయతకు చిహ్నంగా, అనురాగానికి కానుక గా, అవసరానికి బంధువు గా, ఆవేశాలకు ఆయుధాలుగా, లేఖలు మనకు అనేక విధాలుగా కనిపిస్తూనే ఉన్నాయి.

తెలుగులో లేఖల ప్రాధాన్యం గుర్తించి, వందల వేల లేఖల్ని సేకరించిన మొదటి వారుగా సి పి బ్రౌన్ ను పేర్కొనాలి. బ్రౌన్ సేకరించిన లేఖల్లో కొన్నింటిని బంగోరె ప్రచురించారు. రెండు వందల సంవత్సరాల క్రితం నాటి తెలుగు భాషా స్వరూపాన్ని , సాంఘిక విషయాల్ని అంచనా వేయడానికి బ్రౌన్ సేకరించిన లేఖలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇంద్రగంటి శ్రీ శ్రీ లేఖల్లో అమూల్యమైన సాహిత్యపు విలువ ఉంటుంది. చలం లేఖల్లో నిజాయితీ కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. అందుకేనేమో మలయశ్రీ గారు **"చలం లేఖలు వివిధ భావాల, రాగాల స్వరపేటికలు"** అన్నారు . దాదాపు సమకాలీనులైన కవులు, రచయితలు అందరు లేఖా సాహిత్యం లో తమదైన ముద్ర వేసినవారే. 1939 లో విశాఖ నుంచి శ్రీ శ్రీ జరుక్ శాస్త్రికి రచించిన ఈ లేఖ **"తెలుగులో లేఖా సాహిత్యం"** పుస్తకంలో ఈ విషయం ఉంది. అనుభవానందస్వామి, లక్ష్మీ యతీం ద్రుల వంటి వారి లేఖలు మరో ప్రపంచాన్ని ఆవిష్కరి స్తాయి. ఆధ్యాత్మికత ని విశ్లేషిస్తూ భక్తి తత్వాన్ని వెల్లడిస్తాయి వీరి లేఖలు. కనపర్తి వరలక్ష్మమ్మ గృహలక్ష్మి లో రాసిన **"శారద లేఖలు"** ఒకప్పుడు 1930-34 కాలంలో ఎంతో సంచలనం కలిగించాయి. లేఖా రచన చెయ్యడం, కుటుంబీకుల, బంధువులు, మిత్రుల, వ్యాపా రస్తుల లేఖలు మరో కోణం లో సాగుతాయి. అదీకా కుండా సంస్కార సౌజన్యాలకి, జీవితాంశాల వివేచనకి, స్నేహశీలతకి, ప్రేమ తత్వానికి, భాషా వైవిధ్యానికి లేఖా సాహిత్య పరిశీలన ఎంతో ఉపకరిస్తుంది.

రాను రాను లేఖా సాహిత్యం తక్కువ అవ్వడం మనం గమనిస్తూనే ఉన్నాం. ఎక్కడో ఒకచోట ఒక లేఖ కనిపిస్తోంది. ఇటీవల కాలంలో ఏదైనా ఒక అంశంపై కవితలు రాయాలని అడగటం, కథల్ని సేకరించడం తరచుగా జరుగుతున్న నేపథ్యంలో లేఖల మాటేమిటి అనే ఆలోచన వచ్చిందేమో మన కవయిత్రి జ్వలిత గారు ఇటీవల జరుగుతున్న అమానవీయ సంఘటనల పట్ల కదిలిపోయి ఒక కొత్త ప్రక్రియలో కనుమరుగవుతున్న లేఖాసాహిత్యానికి ప్రాణం పోసి, ఈ ఖండన సమాజానికి తెలిపితే బావుండుననుకున్నారేమో తమ సంపాదకత్వం లో పదికాలాలు నిలిచిపోయే లేఖల అవలోకనాన్ని "లేఖవలోకనం" అనే నామధేయంతో గ్రంథాన్ని వెలువరించడం విశేషం. కాకుంటే పురుషులు కూడా ఈ అకృత్యాలకు నిరసించేవారు లేకపోలేదు అనే మాట నిజం. రాక్షసులున్న రాజ్యంలో దేవతలు కూడా ఉన్నట్లు, మానవ మృగాలున్న ఈ రాజ్యంలో కొందరు మహానుభావులు ఉన్నారంటూ కొందరి పురుషుల లేఖల్ని ఆహ్వానించారు. ఆహ్వానిస్తే మరికొన్ని లేఖలు వచ్చేవేమో.. అయితే నాకు తెలిసినంతవరకు ఇలాంటి గ్రంథం తెలుగు సాహిత్యం లో ఇదే మొదటిసారి అను కుంటాను. ఈ గ్రంథం లో మరో ఆసక్తి కరమైన విష యం ఏమిటంటే అనేకమంది కవయిత్రుల, రచయిత్రుల లేఖలతో పాటుగా సావిత్రి భాయి పూలే లేఖ , ముక్తభాయి లేఖ (తొలి దళిత బాలిక), ఓరంగజేబు తన గురువుకు రాసిన లేఖ, అబ్రహం లింకన్ తన కొడుకు టీచర్ రాసిన లేఖ, బోయి భీమన్న లేఖ వీటిలో ప్రచురించడం ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది. వీటితో కలిసి 70 లేఖలు ఉన్నాయి.

ఈ లేఖలన్నీ ఒకే అంశం పై అంటే పసిపిల్లలపై లైంగిక హింసను ఖండిస్తూ సాగాయి. ఈ లేఖలు ఒక్కొక్కటీ ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. పలకరింపు, క్షేమ సమాచారాలు, జరుగుతున్న సంఘటనలు లాంటివి సాధారణంగా లేఖలకు మూలసూత్రాలు. కాకుంటే ప్రపంచం ఎంతగా అత్యాధునికం లోకి ప్రయాణిస్తున్నా, ఇంకా ఇంకా స్త్రీల పట్ల నిత్యం జరుగుతున్న అమానుషాలు, అకృత్యాలు, మారణ హోమాలు, జరుగుతూనే ఉన్నాయి. అక్కడితో ఆగకుండా నీచులు నికృష్టులు కొందరు పసిపిల్లలను కూడా వదిలిపెట్టకుండా చెరపడతు న్నారంటే వీరిని ఉరి వెయ్యాలా? లేక ఖండ ఖండాలుగా నరికి వీధుల్లోకి విసిరివెయ్యాలా కూడా అర్థం కాని స్థితి. జరుగుతున్న కొన్ని సంఘటనలు వింటుంటే ఆడబిడ్డను కనడమే తప్పు చేస్తున్నామా? అనే సందిగ్ధంలోకి మహిళాలోకం జారిపోతోంది. వీటికి కారకులు ఎవరు? అని గానీ, ఇంతటి నీచానికి ఎందుకు ఒడికడుతున్నారు అని గానీ, అసలు వీరు ఇలా కావడానికి కారణాలు ఏమిటి అని గానీ విచారించడం అనేది ప్రభుత్వం, సంబంధిత అధికారులు దాదాపుగా మరచిపోయారు. కాస్సేపు ప్రెస్‌మీట్ పేరిట వచ్చీరానీ భాషను మాట్లాడే ఒక వ్యక్తిని నియమించడం, వారి వెనకాల ముసుగు వీరుల్ని కొందర్ని నిలబెట్టడం ఆ తర్వాత జనం తిరగబడితే వారిని చంపేయడం, లేకుంటే. జైళ్ళలో పెట్టి పోషించడం జరుగుతోంది. అసలు ఆ నేరం చేసింది వారేనా? దొరికిన వారిని చెరబెట్టి చేతులు దులుపుకుంటున్నారా? అనడంలో ఆశ్చర్యం లేదు. ఈ సంఘటనల వెనుక ఎవరున్నారు అనే విషయం కనుమ రుగైపోయి కొన్ని విగత దేహాలు సమాధానంగా మిగిలిపోతున్నాయి. వీటి ఆంతర్యం కనుమరుగైపోతోంది. మళ్ళీ కొన్నాళ్ళకు మొదలు. మళ్లీ ఇదే పరిస్థితి. ఇలా అయితే ఎలా? మహి ళల సంఖ్య తగ్గటం గురించి కూడా అందరికి అవగాహనకు వస్తోంది. అయినా ఎవరి ఆలోచనల్లోనూ మార్పు రావడం లేదు.

ఇలాంటి సంఘటనలపై ఎన్ని

ప్రతులకు : జ్వలిత
సెల్:9989198943

కలాలు తమ సిరాను ఝుళిపించాయో, ఎన్ని గొంతులు రోడ్డుపై ఘోషించాయో, ఎన్ని గుండెలు రగిలిపోయాయో ఏ భాషలో చెబితే ఇలాంటి మృగాలకు అర్థమవుతుంది? నా తల్లి మాత్రమే తల్లి, నా చెల్లి మాత్రమే చెల్లి, నా కూతురు మాత్రమే కూతురు. నా మనవరాలు మాత్రమే మనవరా లు మిగతావారంతా నేను వాడుకుని ఆడుకుని పారేసే అవయవాలు మాత్రమే అనుకునే నీచ నికృష్ట పురుష సమాజాల మెదడుల్ని ఏ సర్ప్‌తో ఉతకాలి? మంచి ఆలోచనలు రావడా నికి ఏ సబ్బును వాడి బండపై మోదాలి? అర్థం కావడం లేదు. ఇలాంటి సంక్షోభం లో కలిగే ఆవేదనే ఇలా ఈ లేఖల రూపంలో ఈ గ్రంథంలో చోటుచేసుకున్నాయి.

లేఖ రాయాలన్నా, కథ రాయాలన్నా, కవిత రాయాలన్నా ప్రముఖులు, వర్ధమానులు అనే ప్రత్యేక శబ్దం అవసరం లేదని నా అభిప్రాయం. ఏదయినా ఆ సంబంధిత గుండె ఘోష తాలూకు భావాలే కనుక ప్రతి లేఖా ఆర్థత నిండిన కలశమే. అమ్మకో ఉత్తరం రాసిన సూర్యాధనుంజయ్, స్నేహితురాలికి లేఖరాసిన ఓరువాల సరిత నరేష్ , నేటి పరిస్థితుల్లో ధైర్యాన్ని నూరిపోస్తున్న కట్టా శ్రీనివాస్ బిడ్డకు రాసిన లేఖ, సమాజాన్ని ప్రేమగా పలకరిస్తూ తప్పొప్పులు వివరించే కుప్పిలిపద్మ డియర్ కు రాసిన లేఖ, కెఏఎల్ సత్యవతి రచించిన అమ్మకు లేఖ, కవితకు లేఖ రాసిన కె.వినోద, వదినగారికి లేఖ రాసిన గోళ్ళమూడి సంధ్య, ఈ బాధ ఎవరికి చెప్పినా వృధా అనుకుని ఏకంగా అలంపూరి జోగులాంబకు అభ్యర్థనా లేఖ రచించిన జోషి పద్మావతి, దేవరకొండ జ్యోత్స్నాదేవి, ఘాలేఖ రాయాలన్నా, కథ రాయాలన్నా, కవిత రాయాలన్నా ప్రముఖులు, వర్ధమానులు అనే ప్రత్యేక శబ్దం అవసరం లేదని నా అభిప్రాయం. ఏదయినా ఆ సంబంధిత గుండె ఘోష తాలూకు భావాలే కనుక ప్రతి లేఖా ఆర్థత నిండిన కలశమే.లేఖ రాయాలన్నా, కథ రాయాలన్నా, కవిత రాయాలన్నా ప్రముఖులు, వర్ధమానులు అనే ప్రత్యేక శబ్దం అవసరం లేదని నా అభిప్రాయం. ఏదయినా ఆ సంబంధిత గుండె ఘోష తాలూకు భావాలే కనుక ప్రతి లేఖా ఆర్థత నిండిన కలశమే.లేఖ రాయాలన్నా, కథ రాయాలన్నా, కవిత రాయాలన్నా ప్రముఖులు, వర్ధమానులు అనే ప్రత్యేక శబ్దం అవసరం లేదని నా అభిప్రాయం. ఏదయినా ఆ సంబంధిత గుండె ఘోష తాలూకు భావాలే కనుక ప్రతి లేఖా ఆర్థత నిండిన కలశమే. ఝాన్సీ కె వి కుమారి శత్రువుకు రాసిన లేఖ, చీదెళ్ళ సీతాలక్ష్మి లేఖ, మిత్రునికి లేఖ రాసిన తంగెళ్ళ శ్రీదేవి రెడ్డి, మిత్రమా అంటూ సమాజ చిత్రాన్ని అక్షరీకరించిన తిరునగరి దేవకి దేవి లేఖ, నన్నవనేని విజయశ్రీ లేఖ , మనుమరాలికి లేఖ రాసిన నర్మదారెడ్డి , ఆడపిల్ల మనసును తెలుసుకుని, సున్నితంగా తమ ఆలోచనల్లో మార్పురావాలని తెలియజేసే తులసి గుగులోత్ జాడలేని నీకు నా లేఖ, అజ్ఞాత మిత్రునికి లేఖ రాస్తూ ఆడపిల్లను సున్నితంగా హెచ్చరించే డా.కె.గీత, ధరణీప్రగడ వెంకటేశ్వర్లు స్నేహితునికి రచించిన లేఖ, నువ్వు లేని వెలితిలోంచి వెలువడ్డ కాంతిరేఖల్ని అక్షరీకరించి లేఖించిన బి.వి.వి.ప్రసాద్, తమ పెద్దమ్మకు లేఖ రాసిన భైరి ఇందిర, కుమార్తెకు

> లేఖ రాయాలన్నా, కథ రాయా లన్నా, కవిత రాయాలన్నా ప్రముఖులు, వర్ధమానులు అనే ప్రత్యేక శబ్దం అవసరం లేదని నా అభిప్రాయం. ఏదయినా ఆ సంబంధిత గుండె ఘోష తాలూకు భావాలే కనుక ప్రతి లేఖా ఆర్థత నిండిన కలశమే.

జాగ్రత్తలు చెబుతూ రచించిన మర్రి జయశ్రీ లేఖ ఇలా ఒక్కటేమిటి? అనేక లేఖలు , ఇందులోని భావాంశాలు చదువుతుంటే మనసు కన్నీటిలో ముంచిన కాగితంలా ముడుచుకు పోతుంది.

అన్నీ లేఖల్ని వివరించి విశదీకరిస్తే మరో ఒక కావ్యమై నిలుస్తుంది. కాకుంటే కొన్ని మాటలు నన్ను ఎపుడూ తరుముతుంటాయి. వాటిని మీ ముందు ఉంచుతాను. మహిళను మహిళ గౌరవించుకున్నప్పుడు, మహిళను సాటి మహిళ కాపాడుకోవాలనుకునే తపన ఏర్పడినప్పుడు, కూతురుకో న్యాయం, కొడుకుకో న్యాయం అని ఇంకా వ్యత్యాసాన్ని చూపుతున్న అమ్మలు కనుమరుగైనప్పుడు, కూతురైతేనే బాధ పడుతుందని, కోడలైతే ఎంత బాధపడినా పర్వాలేదు అనుకునే అత్తలు పూర్తిగా మారినప్పుడు, కులం ఏదైనా, మతం ఏదయినా, ప్రాంతం ఏదయినా ఆడపిల్ల ఆడపిల్లే అనే ఆలోచన వచ్చిన సమాజం ప్రత్యక్షమైనప్పుడు, ఈ ప్రపంచంలో ఏది అత్యంత సులువైన పని అంటే ఆడపిల్లమీద నింద అనుకునే పురుష సమాజం చూపులో మార్పు వచ్చినప్పుడు, కనిపించిన తిండిపై కలిగిన ఆశకు, పరాయి స్త్రీలపై కలిగే ఆశకు వ్యత్యాసం తెలుసుకోని తుప్పుపట్టిన మృగాళ్ళ మనసులు తెల్లగా మెరిసిపోతున్నప్పుడు మహిళలు కోరుకునే భద్రత కొంచెమయినా దొరుకుతుందేమో.. ఈ లేఖల అంతర్యం బోధపడుతుందేమో..

-శైలజామిత్ర
9290900879

భక్తి భావనల ప్రోది ఈ నారసింహ ద్విశతి

'శ్రీ నారసింహ ద్విశతి' అంటూ ద్విశతిని భక్తి పూర్వకంగా లలితకవి, నంది అవార్డు గ్రహీత హరి వేంకట లక్ష్మీ ప్రసాదుబాబాగారు తెలుగు భక్తి జనానికి మహదానందంగా అందించారు. ఈ ద్విశతిని స్తంభాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య చరణారవిం దాలకు అంకితం గావించడం మరో విశేషం. చినానాడే ప్రసాదు బాబుగారికి ఆ స్వామి అనుగ్రహం గురువుల అనుగ్రహంతో లభించింది. ఫలితంగా ప్రసాదుబాబుగారు ఈ ద్విశతిని రాయగలిగారని నమ్మకం. నిగర్వి మన బాబు. ఈ ద్విశతి చదువుతుంటే ఏదో తెలియని అనుభూతి కలుగుతుంది. తెలుగు దేశాల్లోని అన్ని నారసింహ క్షేత్రాల విశేషాలను ఎంతో సుందరంగా అక్షర మాలికలుగా అల్లి, అత్యంత మనోహరంగా నారసింహ స్వామి వారిని మనముందుంచారు.



ప్రతులకు: హరివేంకట లక్ష్మీప్రసాదు బాబు, 6-2-122/ఎ/1, జమ్మిపండపార్కు దగ్గర, ఖమ్మం-507 002.

హాయిగా, నాకు నేను పాడుకుని ఆనందించాను. సింహాచల, మంగళగిరి, వేదాద్రి, కోరుకొండ, పెంచలకోన, కదిరి, మట్టపల్లి, యాదాద్రి అహోబిలం, మహబూబ్‌నగర్, సింగోటం లక్ష్మీపురం, మామిళ్లపల్లి, వెల్చాల, బంజారాహిల్స్, పాలెం, వేములకొండ, వాడపల్లి, ఖమ్మనగరం, గజగిరి (హేమాద్రి)గార్ల ఒడ్డు, సంభాద్రి, యడవల్లి, పాలకుర్తి మల్లూరు, కొడవటంచ, నాచారం, ఘనపురం, లింబాద్రి, మానిక్ బండార్, చుక్కాపూర్, జానకంపేట, ధర్మపురి, బెజ్జంకి, నాంపల్లి, రేకుర్తి, నర్సింహ పల్లి, సుందిళ్ళ, కల్వ, పెనుగంచి ప్రోలు, జుజ్జూరు, నల్లపాడు, మాల్యాద్రి, సింగరాయకొండ, వేదగిరి, సుబ్మమ్మపేట, భీమునిపట్నం, అంతర్వేది, కోరుకొండ, ఐ.ఎస్. జగన్నాధపురం, కొంతేరు, తరిగొండ, చిన్నమండెం, పెన్న అహోబిలం, మద్దువేరు, ఉప్పలపాడు, వంటి క్షేత్రాల్లోని నారసింహ స్వాములను కీర్తిస్తూ రాసిన పద్యాలు నిత్య పఠణీ యాలు. ఎంత బాగున్నావో హాయిగా పాడుకుని సేవించుకోడానికి. ఇవిగాక భగవంతుని లీలావతారాలు, ఆదినారా యణుడు, వరాహావతారము, నారదావ తారము, నరనారాయణులు, కపిలా వతారము, దత్తాత్రేయావతారము, సుయజ్ఞావతారము, ఋషభా వతారము, పృధువు అవతారము, మత్స్యావతారము, కూర్మావతారము, ధన్వంతరి అవతారము, మోహినీ అవతారము, నారసిం హావతారము, వామనావతారము, పరశురామావతారము, వ్యాసావతారము, శ్రీరామావతారము, బలరామావతార రము, శ్రీకృష్ణావతా రము, బుద్ధావతా రము, కళ్ళావతారము, సనకనందనాద్యవతారము, హయగ్రీవావతారము వంటి ఆదిగా అవతారాలపై వ్రాసిన పద్యాలు కడు పసందుగా వున్నాయి.

వర్ణన ఎంతో బాగుంది. ఈ పుస్తకం ఒక్కసారి చదివి తీరాల్సిన శ్రీ నారసింహద్విశతి. ఇప్పటివరకూ 11 గ్రంథాలను వెలువరించిన ఘనత వుంది హరి వేం

జీవితాన సాగిపో

ఆత్మ విమర్శయే
వృద్ధికి ధారి
విశ్లేషణ స్వమిర్శ
సమృద్ధికి సంకేతం.

ఆలోచనలే జీవితానికి
దశ దిశ
ఆలోచనబట్టే జ్ఞానం
జ్ఞానాన్ని బట్టే విజ్ఞానం.

వినూత్న ఆవిష్కరణలు
అభివృద్ధికి రహదారులు
వ్యక్తిత్వంతోనే వ్యక్తికి గుర్తింపు.

నీకు అర్థం కాలేదంటే
మార్చాలిసింది పుస్తకాన్ని
వ్యక్తిని కాదు
నీ ఆలోచనా విధానంమారాలి.

సకారాత్మక ఆలోచనలతో
ముందుకు సాగాలి
ఓపిక సహనం
సమన్వయం
నీ సాధనాలైతే
మానసిక ప్రశాంతత
నీ ఆస్తి అవుతుంది.

స్వచ్ఛంద సేవలో
సాగిపో
సమాజానికి స్ఫూర్తి
దాతగా నిలిచిపో.

మనో నిర్మలత్వం
నీకు మణిహారం అవుతె
నీ జీవితం వెలుగుల
మయమై
ప్రతి రోజు సంతోష సంబరాలతో
జీవితం సార్థకమౌతుంది.

పర నింద మానుకో
ప్రగతి వైపు సాగిపో
విమర్శ మానుకో
ఆత్మవిమర్శతో
అభివృద్ధి పథంలో సాగిపో

-నేదునూరి కనకయ్య
9440245771

కవి మొగ్గలు

సమాజానికి చక్కని దారి చూపుతూ
చెడును ఎత్తి చూపే విమర్శకుడు
సమాజానికి దారిచూపే దిక్సూచి కవి..!.

రవి గాంచని చోటును కూడా గుర్తించి
తనలోని భావాలను తేటతెల్లం చేసే రవి
నిరుపమాన సాహితీ సేవకుడు కవి..!.

లోకహితమే ధ్యేయంగా నిస్వార్థంగా
తన వాణిని బలంగా వినిపించే గాండీవం
నిరంతర సమాజాన్ని కాచే చక్షువు కవి..!.

సాంఘిక దురాచారాలను ప్రశ్నిస్తూనే
మూఢ విశ్వాసాలపై గురిపెట్టే అక్షరయోగి
నూతన ఆలోచనల ఉత్ప్రేరకం కవి..!

కాగితంపై తన కలంతో
ప్రశ్నలను సంధిస్తూ
సమాధానాలు వెతుక్కునేలా చేసే జ్ఞాని
నిత్యనూతనంగా ఆలోచించే
చైతన్యశీలి కవి..!

-సునీత బండారు
9440671530

సామాన్య జీవితం

ఎప్పుడూ
కాలాల వెంట
యాతన మోసుకుపోవటం తోనే
జీవితం కొనసాగుతుంది.

ఉద్యోగాలు ఎందుకు కరువవుతాయో
ఆర్థిక మాంద్యమేమిటో అర్థం కాదు.
బతుకు చిక్కుముడీ వీడదు.

ద్రవ్యోల్బణం అర్థం కాదు
నిత్యం సరుకుల మీద ధరల మోత
బతుకు యుద్ధం కొనసాగుతుంది.

ప్రపంచంలో యుద్ధ పరిణామాలు
బతుకుని చిద్రం చేస్తాయి.

ఇక్కడ సామాన్యుడి బతుకంటే
బతుకు ని ఉతికి ఆరేయటమే.

-గవిడి శ్రీనివాస్
7019278368

అసలు నకలు

నగరానికి గ్రామం నుండి వచ్చాడు
పని చేసుకొని బతక వచ్చాడు
బాగా చదువు కున్నాడు
బంగారు పతకాలు సాధించాడు
నిజాయితికి నిలువుటద్దం
"ఇక నాకు
పని దొరుకుతుంది కదా
అని పక్క వాడిని అడిగాడు"
జవాబు గా పక్కవాడు
"అసలు కావున
నీకు పని దొరకదు
నకలు కు తప్పగా
దొరుకుతుంది అన్నాడు"

నిజాయితి కి కాలం చెల్లిందా!
సత్యానికి చీడ పట్టిం దా!
అర్థం కాక యువత
ఆ అర్థం వెంట
పరుగులు పెడుతుంది

-రేడియమ్
9291527757

సలాం.. సైనికా..

భార్య, బిడ్డలని వదిలి
బోర్డర్ లో కాపలా కాస్తాం?
మాతృమూర్తి ప్రేమకు దూరమైనా?
మాతృభూమి సేవకి దగ్గరవుతాం?
కన్నవాళ్ళు గుర్తొస్తే కన్నీళ్లు కనురెప్పల
సరిహద్దులనైనా దాటుతాయేమో కానీ
హద్దు మీరి ఎవరైనా
సరిహద్దు దాటే ప్రయత్నం చేస్తే
రక్తం చిందించైనా దేశాన్ని కాపాడుతాం.
దేశ సరిహద్దుల్లో కాపలాయే కాదు
అంతర్గతంగాను
శాంతి భద్రతలని కాపాడుతాం
దేశాన్ని విచ్ఛిన్నం చెయ్యాలని చూసే
విద్రోహ శక్తుల భీజమనుస్తాం
కొన్నిసార్లు దేశ పౌరులతోటే
మాకు రాళ్ళ దెబ్బలు
అలాగని పౌరులపై
తుపాకీ ఎక్కుపెట్టలేం .

సరిహద్దుల వద్ద శత్రుదేశాల
తుపాకుల తూటాలు
మా పైకి దూసుకొస్తున్నా
మేం వెన్నుచూపం, వెనుకడుగేయం
తూటాలకి ఎదురెళ్ళి
రొమ్ము చూపి పోరాడుతాం?
గాయాలు మా దేహాలకే కానీ
ఈ దేశానికి కానీయం.
సహచరులు ఒక్కొక్కరు
నేలకొరుగుతున్నా?
తూటాలు మా దేహాలని తాకుతున్నా..
మా శరీరం నుంచి
రక్తం కారి ఏరులై పారుతున్నా
శత్రువుని సరిహద్దు దాటనీయం
శత్రువుని అంతమొందించాకే
మేం అమరులమై..
భారతమాత ఒడిలో
హాయిగా నిదురపోతాం.

- కోనేటి నరేష్
8499847863.

కవితావర్షం

గుండెలోన
కురిసింది అక్షరవర్షము
హృదిని
తడిపింది పదాలజల్లు.

తలలోన
ప్రవహించాయి ఊహలు
మనసులోన
ఏర్పడింది భావము.

ఉల్లం ఉప్పొంగి
పుట్టింది విషయము
చిత్తం స్పందించి
ఇచ్చింది చైతన్యము.

కాగితంపై
అక్షరాలుచల్లింది కలము
పదాలై
పుట్టకొచ్చింది కవిత.

అందమై
ఆకట్టుకుంది కవనము
ఆనందమై
అలరించింది
కవిత్వము.

కమ్మదనమై
ఉదయిస్తుంది కవిత
తీయదనమై
తేనెచల్లుతున్నాడు కవి.

నిత్యమై కురుస్తుంది
కవితావర్షము
సత్యమై నిలుస్తుంది
సాహితీలోకము

-గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్
సెల్: 7981616630

అక్షరకృషీవలుడు- డా॥ ఎస్.వి.రమేష్‌కుమార్

సాహితీ క్షేత్రలో నిత్య కృషీవలుడు డాక్టర్ రమేష్ కుమార్. ఆలోచనా కెరటాలు మనసును తాకిన మరు క్షణమే కాగితపు క్షేత్రంలో అక్షరమై వాలిపోతాడు. ఆలోచనలను బీజాలుగా మార్చు కొని కవితా మొక్కలుగా చిగురించాలని తపన పడే మనిషి రమేష్‌కుమార్. తన సాహిత్యం ద్వారా సమాజంలో మార్పు రావాలని ఆకాంక్షించే ప్రగతిశీలి. తన కవిత్వం కొందరి జీవితాలోనైనా చైతన్యం తెస్తే అదే గొప్ప బహుమతిగా భావించే మానవతావాది. పొడిబారిన బతుకులోకి తడి నవ్వుల కవిత్వాన్ని తెచ్చుకున్న వాడు, బతుకు పొడవునా ఎదురయ్యే సుడిగుండాలకు పరిష్కార పదవలుగా అక్షరాలను మార్చుకున్నవాడు, సాహి త్యంతో సమాజానికి మంచి దారి చూపించగలమని నమ్మేవాడు, కవిత్వమే చీకటిని చీల్చే వెలుగు చక్రం అని భావించేవాడు రమేష్ కుమార్.

పోలేరమ్మను పెద్దమ్మను నడివీధి గంగమ్మను ఇతర గ్రామదేవతలను దాటి తన ఇంటిలోని కుంజమ్మను దేవతగా భావించగలిగినట్టి తత్వం ఆయనది. కుటుంబ శ్రేయస్సు కోసం పెద్దలు చేసిన త్యాగాలను గుర్తు పెట్టుకుని వారినే దేవతలుగా భావించే సాంస్కృతిక విలువలను కాపాడుకునే సహజమైన మనిషి ఈ కవి.

తల్లి, తండ్రి, గురువు అనే ముగ్గురి సహచర్యం వల్లే జీవితం ఫలవంత మవుతుందని గ్రహించిన వాడు ఈ కవి. అందుకే ఈ ముగ్గురి పట్ల తనకున్న గౌరవాభిమానాలను ఆత్మీయంగా అక్షర రూపంలోకి తీసుకొచ్చాడు.

అంతులేని మమకారాన్ని పిల్లలకు పంచే అమ్మ తత్వాన్ని హిమాలయ మంత గొప్పగా చూడటం రమేష్‌కు బాగా తెలుసు. కుటుంబం కోసం తల్లి పడే శ్రమ ఎంత విలువైందో విశ్రాంతి ఎరుగని యంత్రంలా మారిపోయిన అమ్మను చూస్తే తెలుస్తుం దని చెప్పిన అమ్మ బిడ్డ ఈ కవి. అమ్మ కొంగులో అనంతాలను చూసిన క్రాంత దర్శి ఈయన.

నాన్న శిక్షణ కఠినమైనదే అయినా, అది కొడుకు జీవితాన్ని ఎట్లా మారుస్తుందో తన అనుభవంలోంచి చెప్తూ.. 'కఠినంగా మాట్లాడినప్పుడు, కష్టమైన పనులు చేయిస్తున్నప్పుడు తెలియలేదు కానీ ఇప్పుడు తెలస్తోంది ఈనాటి పరీక్షలకు ఆనాడే సిద్ధం చేశారని' ఇప్పుడు అర్థమైంది అంటాడు. ఒంటి కాలి మీద నిలబెట్టడం, వీపు విమానం మోత మోగించడం, పుస్తకాల మధ్య బలవంతంగా కూర్చోబెట్టడం, పాఠాలు చదివించడం, డబ్బును దుబారా చేయకుండా చూడడం ఇలా ప్రతి అంశంలోనూ నాన్న తీసుకున్న శ్రద్ధ అప్పుడు కొంత కఠినంగా అనిపించినా, ఇప్పుడు తన జీవిత మార్గానికి ఒక సూత్రంగా నిలబడిందని చెప్పుకు టాడు. బిడ్డల జీవితాలను మార్చడానికి ఎంతో మంది తండ్రులు చేస్తున్న త్యాగాలకు అంజలి ఘటిస్తాడు.

'జ్ఞానం కోసం వెళ్లే విద్యార్థికి గెలుపు బాట చూపించే దివిటి గురువు, మట్టి బుర్రల్ని ఆలోచనల పుట్టలుగా మార్చే తోటమాలి గురువు. అజ్ఞాన సముద్రంలో చిక్కుకున్న విద్యార్థిని విజ్ఞాన తీరం చేర్చించే దిక్సూచి గురువు, పిచ్చిపిచ్చిగా పెరిగే విద్యార్థి ఆలోచనలని సరిచేసే తోటమాలి గురువు, చీకటిలోయ లోంచి విద్యార్థిని వెలుగు కొండపైకి తెచ్చే నిచ్చెన గురువు, తన శిష్యులు ఆకాశమంత ఎత్తు ఎదిగితే దాన్ని చూసి పరమానంద పడే అల్ప సంతోషి గురువు' అంటూ ఒక గొప్ప గురువుకు ఉండే లక్షణాలను, ఆ గురుసాంగత్య అవసరాన్ని తనదైన బాణీలో చెప్తాడు రమేష్ కుమార్.

మంచి అధ్యాపకుడు తరగతి గదిని వ్యవసాయ క్షేత్రంగా మార్చు కుంటాడు. పాఠాలు చెప్పడమే ప్రథమ కర్తవ్యంగా ఎంచుకుంటా డు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి జ్ఞాన విత్తనాల్ని మదిలో నాటుతాడు. వివిధ గ్రంథాల ప్రాముఖ్యతను తెలిపి విద్యా ర్థుల ఆలోచనా ప్రపంచానికి కొత్త రెక్కలు తొడుగుతాడు. తన శిష్యులు సమాజానికి నీడనిచ్చే వృక్షాల స్థాయికి ఎదగాలని నిత్యం పరితపి స్తుంటాడు. చదువుకు సరికొత్త అర్థాన్ని చెప్పే ప్రయత్నం చేస్తాడు. విద్యార్థులను దొంతి కుండలుగా భావించి వాటి నిండా జ్ఞాన ద్రవాన్ని నింపాలని తహతహలాడు తాడు. మధ్యలోనే చదువు మానేస్తున్న విద్యార్థులు మూకుడుతో మనసును మూసేసు కుంటున్న ఖాళీ కుండలులాగా మిగిలిపోతున్నారని, కొంతమంది మాత్రం జ్ఞానం కోసం నోళ్ళు తెరుచుకొని నిలబడ్డ కుండల్లా ఎదురుచూస్తారని తెలియ చెప్తాడు. ఈ భావనలకు కవితా రూపం ఇచ్చిన కవి, విద్య పట్ల, విద్యార్థుల పట్ల, భవిష్యత్తు పట్ల తనకున్న ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తాడు.

ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పట్ల ఈ కవి ఎంతో చైతన్యంతో ఉన్నాడు. ధర్మాసుపత్రి నేలపై ఈగల దుప్పటి కప్పుకున్న రోగి కళ్ళను చూశాడు. కాలం చెల్లిన మాత్రల్లో.. రోగం నిండి పోయిన రక్తంలో చూపుల మైక్రోస్కోప్ పెట్టి పరీక్షించాడు. పోస్టుమార్టం గదిలో కొన ఊపిరితో పోరాడుతున్న శవం శ్వాసను తాకి చూశాడు. నర్సమ్మల, డాక్టర్ల ఉదాసీన వైఖరి, రోగులు అనుభవించే నరక యాతన ధర్మా సుపత్రుల్లో ప్రత్యక్షంగా గమనిం చాడు. అందువల్ల జరుగు తున్న పరిణామాలను ఎత్తి చూపి, సంస్క రించాల్సిన అంశాలను మన ముందు ఉంచుతాడు.

రమేష్ కుమార్‌కు దేశం పట్ల నిబ ద్ధత ఉంది. సమాజం పట్ల బాధ్యత ఉంది. అందుకే తనకు కనిపించే, వినిపించే ప్రతి అం శాన్ని అక్షర బద్ధం చేసే ప్రయత్నం చేశాడు. మనం తినే ప్రతి గింజ ఈ దేశం ఇచ్చింది అని, మనం

ప్రతులకు:
డా॥ఎస్.వి. రమేష్ కుమార్
ఫ్లాట్:101, శ్రీ నిధి చాలెట్,
విద్యానగర్, తిరుపతి.
సెల్: 9491520740

కట్టే బట్ట ఈ సమాజం ఇచ్చిందేనని, మనం చదివే చదువు ఈ దేశ ప్రజల కష్టం నుంచి అందిందని గుర్తించమంటాడు. బాధ్యతగా మెలుగుతూ దేశ గౌరవానికి పాటుపడమంటాడు. నిద్రపోతున్న ప్రభుత కారణంగానే రైతు బతుకులు ఛిద్రమవుతు న్నాయని వాపోతాడు. ఆశ నిరాశల దోబూచులలో చివరికి రైతులకు పురుగుమందు డబ్బాలే దగ్గరవుతున్నాయని విలపిస్తాడు.

ప్రగతిశీల కవిగా తన ప్రయాణం వెలుగు పూల వేట కోసమే అంటూ నొక్కి చెప్తాడు. తన చుట్టూ ఉన్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరా న్ని చూపిస్తాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారపక్షంలోకి వచ్చిన తర్వాత మరోలాగా మారిపోతున్న నాయకుల ద్వంద వైఖరిని ఎండగడ తాడు. సీట్ల కోసం పోటీ పడే నాయకులు ఓట్లను దొంగిలించి పదవుల్ని అమ్ముకుంటారని, అది దేశాభివృద్ధికి చేటవుతుందని వాపోతాడు. ఓట్ల జాతరలో చితైపోతున్న ప్రజాస్వామ్యాన్ని గురించి ఆలోచించమంటాడు. భారతీయ సంప్రదాయ కుటుంబంలో స్త్రీ పడుతున్న అవస్థలను కళ్ళకు కట్టిస్తాడు. ప్రభుత్వం ఇచ్చే జీతంతో సంతోషంగా బతుకుతూ, ఆ ప్రభుత్వ సంస్థలకు ప్రజలకు సరైన సేవ చేయకుండా మసలే ఉద్యోగులకు చురకలంటి స్తాడు. అవినీతి చెప్పు కింద నలిగిపోతున్న అమాయకులను, తుపాకీ గొట్టానికి బలైపోతున్న మంచి మనుషులను, అధికార ఫైళ్ల కింద మూలు గుతున్న నిస్సహాయులను, అన్యాయం కుర్చి కింద నలిగిపోతున్న దేశభక్తులను వారి కష్టనష్టాలను అక్షరబద్ధం చేస్తాడు.

పల్లె తల్లి రూపాన్ని మన కళ్ళ ముందుంచి, ఆ పల్లె తిరిగి మమతా నురాగాల హరివిల్లుగా మారడానికి మనుషులు చేయాల్సిన కర్తవ్యాన్ని బోధిస్తాడు. కులమత బేధాలు అంత రించాలని, ఆకలి చావులకు ఆత్మహత్యలకు వీడ్కోలు పలకా లని, సమతా భావాలు వెల్లి విరిసి జాతి గౌరవం రెపరెపలాడాలని ఆకాంక్షిస్తా డు. ప్రాణ ం కన్నా వేగం ముఖ్యం కాదని, అది జీవితాలను కుటుం బాలను మింగేస్తుందని, దాని పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తాడు.

పరువు ప్రతిష్టల కోసం పాకులాడే మధ్య తరగతి ప్రజల మనస్త త్వాన్ని , అద్దదారిలో ఎదిగిపోవాలని యువతరం ఆలోచనలను ఎండ గడతాడు. సిగరెట్లు, గుట్కాలు, మత్తు మందులు అమ్మే వాళ్లంతా యమబటులు లాంటి వాళ్ళని ఆక్షేపిస్తాడు.

కాలమనే గుర్రాన్ని ఎక్కి బాల్యంలోకి పరు గులు తీయాలని కోరుకుంటాడు. వానలో తడిసి. కాగితపు పడవల్ని వదిలి, మట్టి ఇల్లు కట్టి, కోతికొమ్మచ్చి ఆడుకోవాలంటాడు. సెలవుల్లో పల్లె కెళ్లి తన కలల లోకంలో విహరించి రావాల నుకుంటాడు. పచ్చని పల్లెలో పాతుకు పోయిన బ్రతుకు వేళ్ళను తడిమి చూడాలనుకుంటాడు. ఆప్యాయతలు పంచి ఆశీర్వదించిన ప్రతి మంచి

డా॥ ఎస్.వి రమేశ్‌కుమార్ (డా॥ సవేర) రచన "వెలుగు పూల కోసం" కవితా సంపుటికి డా॥ఎన్. ఈశ్వర రెడ్డి రాసిన ముందు మాట

మనసును పలకరించాలనుకుంటాడు. వీధి అరు గులపై అందిన అనుభవాల్ని, పొందిన నీతి సూత్రాలను భద్రపరుచు కోవాలనుకుంటాడు. పల్లెలు విరిసిన మంచి అనే పూలను మూటగట్టి తెచ్చుకోవాలని, అది తన ప్రస్తుత జీవితానికి ఆసరాగా ఉంటుందని భావిస్తాడు. బాల్యంలో తల్లిదండ్రులు అవ్వ తాతలు పంచే ఆత్మీయ అనురాగాలను తిరిగి పొందితే ఎంత బాగుం టుందో ఊహిస్తాడు. ప్రతి వ్యక్తికి బాల్యం పట్ల ఉన్న మమకారాన్ని ఈయన గుర్తు చేసి గత కాలపు ఆనందాలను వర్తమానంలోకి తెచ్చి పెడతాడు.

అదే సమయంలో వృద్ధులను అనాధలుగా మార్చకూడదని, అనాధరణకు గురి చేయకూడదని హితవు పలుకుతాడు.

వ్యక్తిగత స్వేచ్ఛలు ఎక్కువైన తర్వాత, ఉ మ్మడి కుటుంబాలు చిందరవందరైపోయాయి. అన్నదమ్ము లు ఆస్తుల కోసం శత్రువులుగా మారి పోతున్నారు. విద్వేషాలు పెంచుకొని ఒకరినొకరు చంపుకుంటున్నారు. ఇలాంటి దశలో కుటుంబ వ్యవస్థ ఎంత గిడసబారి పోతుందో అర్థం చేసుకో వచ్చు. ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్తులో సమతా పుష్పాలు వికసించవని కవి ఆవేదన వ్యక్తం చేస్తా డు. జాతి వైరాలను మరిచి జంతువులు పక్షులు కూడా హాయిగా జీవిస్తున్నాయని, వాటిని చూసైనా మనిషి బుద్ధి తెచ్చుకోవాలని కోరుకుంటాడు.

పసిపాపల లేత నవ్వుల్ని ఆస్వాదించడం ఎలాగో నేర్పిస్తాడు. **'కష్టాల చిమ్మ చీకట్లో దారి కోసం దేవులాడే వేళ నీ వెన్నెల పున్నమి వెలుగుల్లో నా కష్టాలు కరిగిపోయేవి'** అనడంలో అంతర్యం అదే. నిరాశ అనే శిఖరం నుండి కింద పడిపోయే వేళ కల్మషం లేని చేతలు ఊరడిస్తాయని, స్వార్థపు ముళ్ళకంపల్లో చిక్కుకున్న మనసును స్వచ్ఛమైన పూదోటలా తాకే మనస్సు చిన్నపిల్లలకే ఉంటుం దని గుర్తు చేస్తాడు. నిండైన ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిస్తే దేన్నైనా సాధించవచ్చు అని ప్రోత్సహిస్తాడు.

కాలాన్ని వృధా చేస్తే చేయాల్సిన పనులు అలాగే మిగిలిపోతాయని, అందుకే తను ఎక్కడా ఆగిపోనని చెప్తూ **"సమయం మించే లోపు ఆసక్తి తగ్గేలోపు/ శిల్పాలుగా మార్చాల్సిన/ బండరాళ్లు చాలా ఉన్నాయి/ వేణువులుగా మార్చాల్సిన వెదుళ్ళు చాలా ఉన్నాయి/ అందుకే నే నాగలేను/ క్షమించు మిత్రమా"** అంటాడు. సమయాన్ని వృథా చేయడానికి అన్నట్టు ప్రవర్తించే చాలామంది వ్యక్తులకు ఈయన బాధ్యతను గుర్తు చేస్తాడు.

భార్య భర్తల మధ్య వచ్చే చిన్న చిన్న అభిప్రాయ బేధాలను చిన్న చిన్న సర్దుబాట్లతో తొలగించుకో వచ్చని, అలా చేసుకుంటేనే ప్రతి ఇల్లు ఆనంద నిలయంగా మారుతుందని తెలియ చెప్తాడు.

విభిన్న అంశాలను కవితా వస్తువులుగా తెచ్చుకున్న రమేష్ కుమార్ పంట పొలాల్లో కాం లాకు నిలబెట్టిన దిష్టిబొమ్మల ప్రత్యేకతను దర్శిస్తాడు. వాసరుడులో నరుడున్నాడని చమత్కరిస్తాడు. యాంత్రికంగా మారిపోతున్న నేటి మనిషిని మేలుకో మంటాడు. ఎడారిలా మారిపోతున్న జీవితాన్ని సరిదిద్దుకోమంటాడు. ఆకాశమంత ఎత్తు ఎదిగి ఎవరికీ ఉపయోగపడని తాటి చెట్టులా కాకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ఆకలి తీర్చే జామ చెట్టులా మనిషి జీవితం ఉండాలని కోరుకుంటాడు. అమ్మ నాన్నల్ని పోగొట్టుకున్న అనాధ పిల్లల్ని అక్కున చేర్చుకోవాలని తపన పడతాడు.

కనురెప్పలు మూతపడగానే నిశ్శబ్దంగా వచ్చి వాలిపోయే స్వప్నం- కళ్ళు తెరిచిన మరుక్షణం మెరుపులా మాయమవడాన్ని చెప్తూ **"స్వప్నా.. నీకు ఇది తగునా?"** అని చమత్కరిస్తాడు. **"అక్కడ గెలిస్తే కళాత్మకం- ఇక్కడ గెలిస్తే కనీస బాధ్యత, అక్కడ ఓడితే సానుభూతి- ఇక్కడ ఓడితే విభూతి"** అంటూ బతుకాటకు చమక్కులు జోడిస్తాడు. బతుకు బడిలో నేర్చుకున్న పాఠాలు చాలా విలువైన వని, పెద్దల దండింపులు కూడా చల్లని ఆశీర్వచ నాలేనని, మంచి కోసం కష్టాలను అనుభవించడం తప్పేమీ కాదని, కష్టపడ్డవాళ్ళే ఈ ప్రపంచాన్ని తెలుసు కుంటా రని, అలాంటివారు ఈ ప్రపం చమే తమ వైపు చూసే విధంగా ఎదుగుతారని తెలియ జేస్తాడు. మానవ సమాజానికి చెట్లు ఆప్త మిత్రులని వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని పేర్కొంటాడు.

తెలుగు భాష సంస్కృతుల పట్ల రమేష్ కుమార్‌కు మెండైన గౌరవ అభిమానాలు ఉన్నాయి. అందుకే ఇలా అంటాడు.

''తెలుగు తల్లి వంటిది ఆంగ్లం ఆలి వంటిది
తల్లి మనసు నింపుతోంది ఆలి కడుపు నింపుతోంది" అనడంలోనే రమేష్ కుమార్‌కు తెలుగు భాష పట్ల ఉన్న మమకారం అర్థమవు తుంది. ఆంగ్ల భాష యొక్క అవసరం తెలియవస్తుంది.

ప్రపంచీకరణ ఎక్కిస్తున్న మత్తులో మనిషి చిత్తయిపోతు న్నాడు. తనను తాను గుర్తించు కోలేకపోతున్నాడు. తనవారిని తానే గుర్తుపట్టలేనంతగా మారిపోతు న్నాడు. కంప్యూటర్లను నెత్తికెత్తుకుని, సోషల్ మాధ్యమా ల్లో ఇరుక్కు పోయి భవిష్యత్తును చూడలేకపో తున్నాడు. ఈ స్థితి ఇలాగే కొనసాగితే మనిషి యంత్రంగా మారిపోవడానికి మరెంతో కాలం పట్టదు. ఈ దుస్థితి నుండి బయటకు రావాలని రమేష్ కుమార్ ఆకాంక్షిస్తు న్నాడు. ఈ దశలో మలుపుకు స్వాగతం పలుకుతూ తొలికోడి కూతై కూస్తున్నాడు.

సరళమైన శైలి, స్పష్టమైన అభివ్యక్తి, సంప్రదాయ కుటుంబ వ్యవస్థపై ప్రేమ, సమాజం పట్ల సానుకూల దృక్పథం, మార్పు కోసం పరితపించే తత్వం రమేష్ కుమార్ గారి కవిత్వ లక్షణాలు. నీతి నియమాలను సూత్రాలుగా చేసు కుని మనుషులకు మితవు బోధిస్తూ.. తన అక్షరాన్ని విద్యా ర్థుల జీవిత వెలుగుల కోసం అంకితం చేస్తున్న ఆచార్యుడికి అభినందనలు తెలియజేస్తూ.. మరిన్ని కవితలతో సమాజాన్ని నిత్యం చైతన్య పరచాలని ఆకాంక్షిస్తున్నాను.

- డా॥ఎన్. ఈశ్వర రెడ్డి
ఆచార్యులు, తెలుగు శాఖ &
పరీక్షల నియంత్రణాధికారి
యోగి వేమన విశ్వ
విద్యాలయం, కడప.

పుస్తక సమీక్ష

పద్య ఖండికల సమాహారం పద్య నీరాజనం

డా. బొద్దుల లక్ష్మయ్య గారు కరీంనగర్ జిల్లా తేలుకుంట గ్రామంలో జన్మించారు. వీరు ఉన్నత విద్యార్హతలు సంపాదించి ఉపాధ్యాయులుగా, తెలుగు లెక్చరరు గా పనిచేసి 2005 లో ఉద్యోగ విరమణ చేశారు. వీరు అనేక రేడియో ప్రసంగాలు చేశారు. పత్రిక ల్లో వ్యాసాలు కవితలు రాశారు. ముఖ్యంగా శంకరప్ప శతకం ,శ్రద్ధతోడ వినుము శంకరప్ప (పంచ శతి) గీతోపహారం, సన్మాన గీతాలు (పద్యకావ్యాలు), ప్రబోధ గీతాలు(కవిత్వం) , పదునారవ శతాబ్దపూ తెలుగు కావ్యములలో వర్ణనలు- పరిశీలనము (సిద్ధాంత గ్రంథం),సప్తతి వసంతోత్సవ ము(పద్య కావ్యము) , జీవనయా నము(పద్య కవితా సంకలనం), మా ఊరు తేలుకుంట (అభినందన పద్యశతి), శ్రీ రఘురామా (కంద పద్య త్రిశతి) శ్రద్ధతోడ వినుము రాజ్యలక్ష్మి (పంచ శతి) మొత్తం 11 పుస్తకాలు ముద్రించారు. అందులో వర్ణనలు పరిశీలనము అని పిహెచ్డి సిద్ధాంత గ్రంథం కూడా ఉంది. కరీంనగర్లోని పేరెన్నికగన్న పద్య కవులలో ఒకరు . వీరు రాసినవన్నీ కూడా ఎక్కువ శాతం పద్య కావ్యా లు. ప్రస్తుతం సన్మాన గీతాలు, ప్రబోధ గీతాలు పేరుతో ప్రచురిం చిన వాటిని మరియు మరికొన్ని పద్య ఖండికలను చేర్చి పద్య నీరాజనం పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. పుస్తకము కవర్ పేజీపై చదువుల తల్లి చిత్రం వేయడంలో వారికి సరస్వతి పట్ల ఉన్నభక్తిప్రపత్తులు తెలుస్తున్నాయి. అదే విషయాన్ని ప్రారంభంలోనే పద్యంలో తెలియజేశారు.

స్థిరముగానుండదొకచోట సిరుల రాణి
యావెం వెనువెంట పరుగిడ
నవనియందు
నెవని తరచౌను వాగ్దేవి! నిన్ను గొలిచి
సరుడు సుఖమందు నిహమం దు
పరమునందు
అదేవిధంగా తన తల్లిని స్మరిం చుకుంటూ మరొక ఆణిముత్యాన్ని స్తుతి గీతంగా పేర్కొన్నారు

సమర్పణ గీతాలు శీర్షికన గురువుల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ ఉ పాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మాన్యులం దరికీ సన్మాన సమర్పణ గీతాలు అందజేశారు.

తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలకు అవ సరమైన వసతుల కోసం సహకరిం చిన ప్రముఖులను,గ్రామ పెద్దలను ప్రారంభ గీతాలలో ఎత్తుకున్నారు.

తనకు అక్షర జ్ఞానాన్ని అందిం చిన ఉపాధ్యాయులను ప్రాథమిక స్థాయి నుంచి మొదలుకొని ఉన్నత స్థాయి వరకు తన జ్ఞాన సముపార్జనకు మూలమైన గురువులను అధ్యాపక గీతాలు అను పేర పద్యాలతో నీరాజనాలర్పిస్తూ గుర్తుకు చేసుకు న్నారు.

స్నేహం అంటె గుర్తుకొచ్చేది శ్రీకృష్ణ
కుచేలుల.
కలిసి మాటాడుకొను వేళ కష్టసుఖము
లన్ని కలబోసుకొనవచ్చు చిన్ననాటి
చెలిమి కన్నను వేరొక కలిమి లేదు
తారతమ్యములకొకింత తావు లేదు.

అంటూ తన మిత్రులైన దొంత భూమయ్య, వేముల మల్లేశం, వెంకటేశం, వేణు స్వామి, శంకరయ్య ,నాగుల బుచ్చయ్య, లింగమూర్తి, యేసయ్య ,హనుమంతరావు, బోడ రాఘవరెడ్డి , బోడ మల్రెడ్డి, మదనమోహన్, కన్నం సత్యనారాయణ తదితర స్నేహితులను పద్య రూపంలో వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

అలాగే తనకు అత్యంత ఆప్తులై ఉండి ప్రస్తుతం ఈ లోకంలో లేనటు వంటి గోపాలరత్నం, నరసింహారెడ్డి, నాగుల పోచమల్లు, సంగసాని రాజారెడ్డి ,అంజిరెడ్డి, బోడ రాఘవరెడ్డి ,బూర రాజేశం, రామ్ సింగ్ , గోపు తిరుపతిరెడ్డి, అమృత రెడ్డి ,వామన రెడ్డిలను స్మృతి గీతాలతో మనసం చేసుకున్నారు. ఆయా పద్యాలు ఎదు రుగా ఎవరి గురించి రాశారో అతని చిత్రాన్ని ఇందులో వేయడం ప్రత్యేకత.

చక్కని సందేశాత్మకమైన అం శాలతో కూడినది ప్రబోధ గీతాలు. వివిధ సందర్భాలలో ఆయా సంద ర్భాలకు అనుగుణంగా తాను చదివిన పద్యాలు అన్నింటిని గూర్చి విభిన్న శీర్షికల ద్వారా అందించడం జరిగి ంది. వాటిలో కొన్నింటిని పరిశీలి ద్దాం.

పెక్కు సభలలో పలుమారు నిక్కి నిక్కి
మాటలాడిన ఫలమేమి? మరతు రన్ని
విన్నవారును మరి మరి వినగలేరు
గ్రంథమొకటైన నది కలకాల ముండు

మనం మాట్లాడిన మాటలు శాశ్వతం కాదు.ఇతరులతో చేసిన సంభాషణలు నిలిచి ఉండవు.వాటిని మర్చిపోతాం. మనం ఏం చేసినా అది స్థిరంగా ఉండదు. స్థిరంగా ఉ ండేవి, భవిష్యత్తరాలకు జ్ఞానాన్ని పంచేవి, చరిత్రను పరిచయం చేసేవి ఒక్క గ్రంథాలు మాత్రమే. అందుకే ఒక పుస్తకం వంద మంది మిత్రులతో సమానమని అన్నారు.

మనం ఎంత సంపాదించినా, డబ్బు వల్ల గౌరవం పెంపొందదు. మన వద్ద ధనమున్నంతవరకే ఎదుటి వాడు గౌరవిస్తాడు. అది కాస్త దూరమైతే మనల్ని పట్టించుకోరు. కానీ ఒక మంచి మిత్రుడు మన చెంత ఉంటే ఆ మిత్రుని వల్ల మనకు గౌరవం చేకూరుతుంది పువ్వుల చేత తావికి సువాసన అబ్బినట్లు. అందుకే ప్రతి ఒక్కరూ ఒక మంచి స్నేహితుడిని సంపాదించుకోవాలి.

తెలుగు వలన బ్రతుకుదెరువు లేదని తల్ల
**డిల్లువార లూరడి

2002లో రాసిన కథ

కరువు అను సత్యపాలుని కథ

సత్యపాలుడు రాజపదవి కోసం తండ్రిని చంపి, మామను జైల్లో పెట్టి అధికారానికి వచ్చాడు. అందమైన రాజభవనాలు అంతఃపురభవనాలు ఎన్నో కట్టించాడు. ఎన్నో యుద్ధాలు చేశాడు. తన మిత్రులకు పదవులు పంచాడు. కంటకులను ఏరిపారవేశాడు. ప్రధానులు ఉపప్రధానులు శాఖామాత్యులు, ఉపశాఖామాత్యులతో ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క మంత్రిమండలిని ఏర్పాటు చేశాడు. తన బంధువులు వంది, మాగధులందరికీ పదవులిచ్చాడు. తనకు ఎదురు తిరుగుతారనుకున్న వారందరిని విదేశాల్లో రాయబారులుగానో, గవర్నర్లుగానో, నామినేటెడ్ పదవులిచ్చి సంతృప్తి పరచాడు. తన వారందరికీ యూనిఫారాలు కుట్టించాడు. ఏ ఆఫీసుకైనా ఆ యూనిఫారాల మీద వెళితే పనులు క్షణాల మీద కావల్సిందే. లేకుంటు ఆ ఆఫీసర్ శంకరగిరి మాన్యాలు పట్టవల్సిందే. తగిన సైన్యంతో పోలీసు బలగంతో ప్రశాంతంగా పరిపాలిస్తున్నారు రాజువారు. ఆ దేశ ప్రధాని తనదేశం గురించి విదేశాలలో ప్రచారానికి ఆపుడపుడు వెళ్ళి వస్తుంటారు. యిలా ఆ రాజుగారు చాలా కాలం సుఖ పరిపాలన సాగించిన మీదట..

ఇపుడు మన కొచ్చిన కరువులాంటి భీకర కరువొచ్చింది. చెరువులు, దొరువులు, బావులు నదులు అన్నీ ఎండిపోయాయి. సంవత్సరాల తరబడి వర్షాలు లేవు. జనం నీళ్ళకు తిండికి మొఖంవాచిపోయారు. ఎక్కడా గడ్డిపరకలేదు. భూమ్మీద నీళ్ల చుక్కలేదు. గడ్డిలేక ఎన్నో పశువులు చెల్లుకున్నాయి. వాటితో రాజావారు విదేశ్య మారకం సంపాదించారనుకోండి. ప్రజల్లో కోలాహలం బయలుదేరింది. దోపిడీలు దొంగతరాలు హత్యలు ఎక్కువయ్యాయి. తిండిలేని జనం దారి గాచి రాజావారికి వెళ్ళే బియ్యాన్ని రాజకుటుంబాలకు, బంధువులకు, మంత్రులకు వెళ్లే ఆహార పదార్థాలను దోపిడీ చేయసాగారు. రాజకుటుంబంలో మంత్రిమండలిలో కోలాహలం బయలుదేరింది. విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన ఆ దేశ ప్రధానికి సహచరులు ఈ వార్త చేరవేశారు. ప్రధాని వెంటనే రాజావారిని కలిశారు.

"ప్రభూ"

"ఏంటి ప్రధానీ విశేషాలు..?"

"దేశంలో విపరీతమైన కరువొచ్చింది ప్రభూ"

"కరువా అంటే?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు రాజు.

"గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో వర్షాలు లేవు. నీటి వనరులన్నీ ఎండిపో యాయి. పంట ల్లేవు, పల్లెల్లో ప్రజలకు తిండి గింజల్లేవు. తాగడా నికి నీళ్లులేవు. జనం ఆకులలాలు తింటున్నారు. సరియైన తిండిలేక జనం నానారకాల జబ్బులతో అవస్థలు పడుతున్నారు. గ్రామాలల్లో దోపిడీలు దొంగతనాలు ఎక్కువయ్యాయి. ఉన్నవాళ్ల ఇల్లు లేని వాల్లు దోచుకుంటున్నారు. అన్నింటికి మించి రాజప్రసాదానికి వచ్చే ధాన్యాన్ని ఆహార పదార్థాలను దారిగాచి దోచుకుంటు న్నారు. ఇంకా ఆలస్యం చేస్తే జనం తిరుగుబాటు చేయవచ్చు. పనుల్లేని జనం, ఆకలిగొన్న జనం ఒక్కసారిగా తిరగబడితే మనం ఏమీ చేయలేము మహాప్రభూ'' ప్రధాని పరిస్థితిని సుదీర్ఘంగా రాజావారికి వివరించాడు.

"అయితే మన మిప్పుడేం చేయాలి?" రాజావారు ప్రశ్నించారు. " రేపు మంత్రి మండలిని అత్యవసరంగా సమావేశం పరచండి, అందులో చర్చిద్దాం అన్నారు".

"చిత్తం!"

సత్యపాల రాజుగారి ఆజ్ఞమేరకు మంత్రి మండలి అత్యవసరంగా సమావేశమయింది. ఆయా శాఖల మంత్రులు లేచి తమతమ శాఖల పరిస్థితిని వివరించారు. వర్షాలు కురవాలి, వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి. ప్రాణాలు దక్కుతాయి. మంత్రలం దరిపక్షాన ప్రధాని తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు.

"వర్షాలు కురువాలా! అది మన చేతిలో వుందా! అందుకు మనమేం చేయాలి?' రాజుగారు సూటిగా అడిగాడు. రాజావారు వర్షాల శాఖామంత్రి వైపు చూశాడు. ఆయన దేవాలయ శాఖమంత్రివైపు చూశాడు. దేవాలయశాఖమంత్రిని పాపం ఏ సమావేశం లోనూ మాట్లాడనీయరు. బిక్కుబిక్కుమంటూ ఓ మూల కూర్చుంటాడు. ఇపుడు తనకు ఛాన్సు దొరికిందని తెగసంతోసపడి పోయా డు. లేచినిల్చుని టోపీ సవరించు కున్నాడు. గొంతును సవరించుకుని తన ఉపన్యాసం మొదలుపెట్టాడు.

"రాజా! దేశంలో పాపం రోజు రోజుకి పెరిగిపోతున్నది. దైవచింతన లేదు. దేవుని గుళ్ళన్నీ పాడుబడిపోయాయి. పూజారులను పెద్దలను ఎవరు లెక్కచేయడం లేదు. కొన్ని పురాతన దేవాలయాలు మట్టిలో కలిసిపోయాయి. అందుకే భగవంతుడు ఆగ్రహించాడు. ఈ కరువు అందుకేవచ్చింది. మనం వెంటనే పాడుబడ్డ పురాతన గుళ్ళన్ని బాగు చేయించాలి. ప్రతి గుళ్ళో ధూపదీపనైవేద్యాలు పెట్టించాలి. భూమిలో కూరుకుపోయిన శివలింగాలు విగ్రహాలు బయటకు తీసి పునఃప్రతిష్ఠ చేయాలి. పూజాదికార్యక్రమాలు నిర్వహించాలి. శివాలయాల్లో వున్న శివలింగాల మీద అవి మునిగేంత వరకు నీళ్ళు పోయాలి. అప్పుడుగాని శివుడు కరుణించి గంగను వదలడు. వర్షాలు పడి మన కరువు తొలుగుతుంది". దేవదా యశాఖ మంత్రి సుదీర్ఘ ఉపన్యాసం చేసి ముఖానికి పట్టిన చెమటను పైకండువతో తుడుచుకున్నాడు.

రాజావారు సావధానంగా వింటూ కూర్చు న్నారు. "శివలింగాలు మునిగేంత వరకు నీళ్ళు పోయాలా? అంతనీరే వుంటే మనకు ఈ కరువెక్కడిది" నీటి శాఖామంత్రి లేచి ధర్మసందేహం వెలిబుచ్చాడు. ప్రతి వూల్లో అన్ని బావుల వద్ద సైన్యాన్ని కాపలా పెడదాం. జనాలు నీరు తోడుక పోకుండా చేసి ఉన్న ఆ కొద్దిపాటి నీళ్ళతో శివలింగాలను అభిషేకం చేద్దాం" హెూంశాఖామంత్రి భరోసా ఇచ్చాడు. ఈ సూచన రాజావారికి బలే నచ్చింది. దేవాలయ శాఖా మంత్రిని మంత్రిని మెచ్చుకున్నాడు. "ఎంతడబ్బు ఖర్చైనా వెనుకడుగు వేయవద్దు. పురాతన గుళ్ళన్ని బాగుచేయించండి. ధూపదీపనైవేద్యాలు పెట్టించండి. శతసహస్ర జల హెూమాలు జరుపండి. అన్ని శివలింగాలు మునిగేంత వరకు నీళ్ల పోయించండి''. రాజా వారు ఆజ్ఞ జారీచేశారు. దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. దేశ ప్రజలను ద్దేశించి రాజావారు రేడియో టీవీలల్లో సందేశాలి చ్చారు. జలాభిషేకం అయిపోయే వరకు ప్రజలు ఒక్కపూట నీళ్ళు తాగి పొదుపు పాటించాలని కోరారు.

సత్యపాలరాజాజ్ఞ ప్రకారం దేశంలోని గుళ్ళన్నీ బాగుచేయబడ్డాయి. దూపదీపనైవేద్యాలను ఏర్పాటు చేశారు. ప్రతి గుళ్ళోను పుజారులను ఏర్పాటు చేశారు. శివలింగాలు మునిగేంత వరకు నీళ్ళు పోయసాగారు. నీళ్లకు రేషను విధించారు. నీరు లేని గ్రామాలకు వేరే ప్రాంతాల నుండి నీళ్ళు తెప్పించి శివలింగాల మీద పోయసాగారు. దీంతో రాజావారి బొక్కసం దివాలా తీసింది. ఉద్యోగులకు జీతభత్యాలు లేవు. విదేశీ మారకం లేదు. మంత్రులకు రాజోద్యగులకు విదేశీ పర్యటనకు డబ్బుల్లేవు. రాజబంధువులకు ఖర్చులకు సరిపడా డబ్బులేదు. మంత్రి మండలిలో కలకలం బయలు దేరింది. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదుర్కొం టున్నది. పరిస్థితి రాజువారికి ప్రధాని వివరించాడు. "అపుడేమో ప్రజలు తిరుగుబాటు చేస్తారనుకున్నాం. ఇపుడేమో మంత్రులు రాజబంధువులు తిరుగుబాటు చేసేటట్టుంది ప్రభూ". ప్రధాన మంత్రి పరిస్థితిని కూలంకషంగా వివరించాడు.

రాజావారి గుండెల్లో గుబులు బయలు దేరింది." "ప్రజలనైతే సైన్యం సహాయంతో అణచవచ్చు. మరి తన మంత్రి మండలి రాజబంధువులు తిరుగుబాటు చేస్తే తన పనిఖాళీ" రాజుగారు తల పట్టుకున్నాడు. మన బొక్కసంలోని డబ్బంతా ఎటు పోయినట్లు?" రాజావారి ప్రశ్న.

"అయ్యా! మన డబ్బంతా ఎక్కడికో వెళ్లలేదు. విదేశాలకు పోలేదు. మన దగ్గరే వుంది. మన ప్రజల దగ్గరే వుంది. ముఖ్యంగా మొన్న మీ ఆజ్ఞ ప్రకారం పాత గుళ్ళు గోపురాలు బాగుచేసిన మేస్త్రీలకు కూలీలకు, నీళ్ళు మోసిన కూలీలకు ఖర్చయింది

ప్రభూ!" అయితే ప్రజల మీద ఇపుడున్న పన్నులను రెట్టింపు చేయండి. పాత బకాలయిలను మొత్తం వసూలు చేయండి. ఏలాగయినా బొక్కసాన్ని నింపండి" రాజావారి ఆజ్ఞ.

రాజుగారి ఆజ్ఞమేరకు అధికారులు. సైన్యం గ్రామాల మీదపడ్డారు. బలవంతంగా పన్నులు వసూలు చేశారు. ఇవ్వలేని వారి భూములను పశువులను ఇంట్లో వస్తువులను వేలంవేసి బొక్కసంలో జమ చేశారు. బొక్కసం నిండిపోయింది. రాజావారు ఊపిరి పీల్చుకున్నారు. ఈలోగా దేశంలో తేలికపాటి వర్షం పడింది.

"ప్రధాని! ఇక దేశంలో ప్రజల కష్టాలు తీరినట్టేనా" రాజావారి ప్రశ్న.

"లేదు ప్రభూ ప్రజలు పనులు లేక నానా కష్టాలు పడుతున్నారు. దేశం విడిచి వలసలు పోతు న్నారు. కూలికి పోదామంటే గ్రామాలల్లో పను ల్లేవు. అర్థాకలితో ఉప్పిడి ఉపవాసాలుంటున్నారు"

"మరి ఇప్పుడేం చేద్దాం?"

"కరువు పనులు చేపడితే జనానికి పనిదొరుకు తుంది ప్రభూ" ప్రధాని చెప్పాడు.

"అయితే వెంటనే కరువు నివారణ కింద 100 కోట్ల రూపాయిలు విడుదల చేయండి. గ్రామ గ్రామాన రోడ్లు వేయించండి" చెరువులు కాలువలు బాగుచేయించండి. విశ్రాంతి మందిరాలు అతిథి గృహాలు నిర్మించండి. ప్రజలకు పనులు దొరికేలా చేయండి. కరువు పనులు చక చకా జరిగిపోవాలి. ఒక నెల రోజులలో ఈ పనులన్నీ జరిగి కరువు రోజుల్లో జనం సుఖంగా బ్రతకాలి. రాజు మంత్రి మండలిని పురమాయించాడు. 100 కోట్ల రూపాయిలు బొక్కసం నుండి విడుదల చేశాడు.

మంత్రి మండలిలోని వారికి రాజబంధువు లకు పెద్దవారికి పెద్ద, చిన్నవారికి చిన్న కాంట్రాక్టులు దొరికాయి. దేశంలో ఎక్కడ చూసి నా కరువు పనులే. రోడ్లు వేయడం చెరువులు తవ్వడం, చకా చకా జరిగిపోతున్నాయి. ఓ నెల రోజుల్లో యిచ్చిన పనులన్నీ పూర్తయి పోయాయి. 100 కోట్ల రూపాయలు ఖర్చయిపోయాయి.

కాంట్రాక్టర్లందరు ఇంతమంచి కరువు పథకం అమలు పరిచినందుకు రాజావారికి భారీ అభి నందన సభను ఏర్పాటు చేశారు. దారి పొడవునా రాజుగారి మీద పూల వర్షం కురిపించారు. రాజ ప్రసాదం విడిచి బయటకు రాని రాజావారిని చూడాలని దారి పొడువునా ప్రజలు బారులు తీరి నిల్చున్నారు. టాపులేని కారులో ప్రజలకు నమస్కారం చేస్తూ చిరునవ్వులు చిందిస్తూ సభా వేదిక చేరారు. చప్పట్లు మారుమ్రోగాయి. బాజాబజెంత్రాలు మ్రోగాయి. బ్రాహ్మణులు వేదమంత్రాలతో రాజావారికి ఆశీర్వచనం పలికాడు. సభ నిండుగా వుంది. వేదిక మీద మంత్రి మండలి కాంట్రాక్టర్ల సంఘం పెద్దలు ఆశీనులయ్యారు. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు.

ప్రధాని ఆ రోజు సభా కార్యక్రమం వివరించాడు. కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు లేచి ముందు రాజావారికి తదుపరి ప్రజలకు నమస్కరించాడు.

"పూజ్యులైన రాజావారూ మంత్రిమండలి సభ్యులారా, ఓనా దేశ ప్రజలారా! రాజావారు మన దేశానికి మన దేశానికి చేస్తున్న సేవ మరువరానిది. ఈ కరువురోజుల్లో ఎన్నో పనులు చేపట్టి ప్రజలకు పనులు కల్పించారు. ఒక్క నెలలో 100 కోట్ల రూపాయల పనులు చేయించిన ఘనత వారిది. అన్ని గామాలలో కరువు పనులు చేయబడ్డాయి కూలీలకు పనులు దొరికాయి. ఇక ముందు కూడా ఇలాంటి పనులు చేయిస్తారని ఆశిస్తాను. వారు మనదేశానికి మన ప్రజలకు చేసిన సేవలకు కానుకగా ఈ చిన్న స్వర్ణకిరీటం మా సంఘంతరఫున రాజావారికి సమర్పిస్తున్నాం" రత్నాలు పొదిగిన బంగారు కిరీటం రాజావారి తలపై వుంచాడు కంట్రాక్టర్ల సంఘాధ్యక్షుడు. జనం చప్పట్లు కొట్టారు. మేళతాళాలు మోగాయి. "సత్యపాలరాజుకి జై" నినాదాలు మిన్నుముట్టాయి. సంతోషంతో రాజావారు ఓ నెలరోజులలో 100 కోట్ల కరువు పనులు చేసిన కాంట్రాక్టర్లను అభినందించారు. ఇంకో 100 కోట్ల పనులు మంజూరు చేశారు.

అర్థాకలితో పస్తులుంటున్న జనం కాల్లీడ్చుకుంటూ ఇల్లు చేరారు. ఇదీ సత్యపాలుని కరువు కథ.

-మేరెడ్డి యాదగిరిరెడ్డి
9949415798

కాంట్రాక్టర్లందరు ఇంతమంచి కరువు పథకం అమలు పరిచినందుకు రాజావారికి భారీ అభి నందన సభను ఏర్పాటు చేశారు. దారి పొడవునా రాజుగారి మీద పూల వర్షం కురిపించారు.

నానీలు

స్వాతంత్ర్యం
నిజంగా జన్మహక్కే
మరి పేదరికం
బ్యాడ్ లక్కా!?

అలరించావా
ఆమె పూలగుత్తి
వేధించావా
అవుతుంది మెత్తని కత్తి

ఆమె లోకం
అతను కాలం
ఇద్దరూ కలిస్తే
అది ఇంద్రజాలం

మనసు మంచిదైతే
మానవత్వం
కుళ్లు బైటపడిందా
కులతత్వం

-డా॥శిరీష
సెల్: 98660 50220

రెక్కలు

చిన్నవృత్తం గీసుకొని
బిగుసుకుపోతావు నువ్వు
నిన్ను కదుపులో పెట్టుకొని
పెద్ద వృత్తమవుతారు వాళ్ళు.
ఎల్లులు లేనిది-
కన్న ప్రేమ.

కడనాటికైనా
కావొద్దు
భూమికి దూరం
భూమికి భారం.
విడరాని బంధం-
మనిషీ, మహి

కల్మషం
రాసీపం
మనిషికి
నయంకాని జబ్బులు
పెద్దలకి వరం-
పసి హృదయం

-పి.శ్రీనివాస్ గౌడ్
9949429449

నాటి తరం వారి కథలు నేటి తరానికి
కథల వంతెన

1999 లో రాసిన కథ

పడమటి నీడ

-హనీఫ్, సెల్:9948714105

కొన్ని రోజుల్లో ఇద్దరి మధ్యకు ఓ చిరుప్రాణి, నిహారిక సంతోషానికి అవధుల్లేవు. ఎప్పుడూ పిల్లాడి ధ్యాసే, అచ్చు నిహారిక ముఖంలోంచి వూడిపడ్డట్టు వున్నాడు. ఇద్దరి మధ్య పిల్లాడిరాకతో మాటలు తగ్గినాయి. నిహారిక చర్యలు, దిన చర్చల్లో మార్పొచ్చింది. ఇద్దరి మధ్య ఎడం పెరిగింది. గతంలో చాలా సూర్యాస్తమయాలు వూరి బయటకు పోయి గడిపేవాళ్ళం. అలాంటి ఆప్త అస్తమయాలు గురించి కోరినా తన నుంచి ప్రోత్సాహం లభించేది కాదు. వంట్లో బాగుండలేదనో, మనసు బాగోలేదనో దాటవేయడం మొదలు పెట్టింది. ఇద్దరి మధ్య తెరలు, భావాల మధ్య అంతరాలు. గులాబి పువ్వుకు రక్షణ ముళ్లవలయం.. తల్లిదండ్రులేకదా? ఏదో అపనమ్మకం, బాహ్య పరిస్థితులనుంచా, అంతర్ ముఖీనం నుండి తలెత్తే సమస్యల నుంచా? ఏదో మనసులో పేరుకొని వుండి వుంటుంది. అందుకే పిల్లాడిని ఎప్పుడూ నిండుగా గుడ్డలు కప్పి దేన్నుంచో దూరంగ వుంచాలని చూస్తుండేది.

సిటీకి వెళ్ళి మూడు రోజులయింది. తెల్లవారు ఝామున బస్సుదిగి ఇంటికి వచ్చాడు. తలుపుకు తాళం వేసి కనపడింది. ఎటువెళ్లిందబ్బా అనుకుంటూనే కిటీకీపైన వున్న వెంటిలేటర్‌లో చేయిపెట్టి తడిమాడు చేతికి తాళం చేయి తగిలింది. తలుపులు తీస్కొని లోనికి వెళ్ళాడు. ఇంట్లో ఫ్యాన్ తిరుగుతూనే వుంది. ఫ్యాను కూడా ఆఫ్ చేయలేని అర్జెంట్ పనేముంది అని తలగోక్కున్నాడు. పిల్లాడికి ఏమన్నా హఠాత్తుగా జబ్బు చేసిందోమో హాస్పిటల్‌కు పోయే తొందరలో మర్చిపోయి వుంటుందనుకున్నాడు. ఫ్యాను గాలికి టిపాయి మీదున్న తెల్లటి కాగితం తన వునికిని చాటుకుంటూ కన్పించింది. టక్కున చేతుల్లోకి తీసుకున్నాడు. అక్షరాలు మసకబారుతున్నాయి. తను తప్పుగ చూస్తున్నా డేమోనని కళ్ళు నులుముకొని కనురెప్పలను పెద్దగా తెరుస్తూ చదివాడు. విషయం మారలేదు, మళ్ళీ మళ్ళీ చదువుతున్నాడు. ఎన్నోసార్లు చదువుకున్నాడు. చిన్నగా నిశ్శలంగా వున్న చెరువులో రాయి పడ్డట్టయి అలలు మొదలైనాయి. జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నవాడు శత్రువు అధునాతన ఆయుధాలతో వెంటాడుతుండగా, కుందేలు పిల్లల్లా చటుక్కున తప్పించుకొని శత్రువు కళ్ళుగప్పి, చిటికెలో మాయమైన మెళుకువ తెల్సినవాడు. నిశ్చేష్టుడై రాయిలా మారాడు. పడమటి నీడ దట్టంగా విస్తరిస్తుంది.నిహారిక రాసిన వుత్తరం చేతిలోనే వుంది. చాలా భారంగా వుంది. మళ్ళీ చదివాడు ప్రసాద్.

మైడియర్ ప్రసాద్!

మునుపట్లా నీతో వుండలేక పోతున్నాను. ఇక వుండలేనేమోనని అనిపించింది. ఇంటికి వచ్చిన వాళ్ళందరితో 'పిల్లాడి నాన్న ఎటు వెళ్ళారు' అని ఇరుగు పొరుగు అడుగుతున్నప్పుడల్లా, వాడిని నీ బిడ్డగా చూళ్ళేక, చెప్పలేకపోతున్నాను.

అందుకే ఈ నిర్ణయానికి వచ్చాను. ఎంత దాచుకోవాలని ప్రయత్నించినా, బాబుపట్ల నీలోని కనపడీ కనపడనట్లున్న అయిష్టత ఎంతో కొంత నాలో సెగపెడుతూనే వుంది. గ్లిజరిన్ కన్నీళ్ళు ఎంత కాలం ప్రవహిస్తాయి? నీ ప్రేమా అంతే. మరి రచ్చకెక్కి, పోట్లాడుకొని విడిపోవడం నాకు ఇష్టముండదు. బాబుని, నన్నూ పోషించుకోలేని దాన్నేంకాదులే. చదువుంది గదా, అది కష్టపడి మమ్మల్ని పోషిస్తున్నట్టు నిష్టూరపడదు. బాబులాగ అదీ నాలో భాగమే. నీ..సారి..

-నీహారిక

ఎన్ని సార్లు చదువుకున్నదో అర్థం మారడం లేదు. ఎన్నిసార్లు మర్చిపోవాలని అనుకున్నా మరిచిపోవడం సాధ్యం కావడం లేదు. థోకేబాజ్ తనం, అతుకుల బతుకులు, ఎవరిది? వెంటాడే ప్రశ్న. వేధించే ప్రశ్న. సమాధానం ముందు వేల ప్రశ్నల ఘర్షణ ఇదీ జీవితం.

జనజీవన స్రవంతిని ఎవరో హైజాక్ చేస్తున్నారు. తినిపెట్టే కళ జీవితాల్లో వేళ్ళూనుకుంటుంది.

గట్టిగా కళ్ళు మూసుకున్నాడు. చమర్చిన కళ్ళను తుండుతో వత్తుకుంటూ కూరగాయలు సర్దేపనిని మొదలుపెట్టాడు.

(జ్వలిత సంపాదకత్వంలో వెలువడిన "ఖమ్మం కథలు" నుండి...)

మనుషుల మధ్య కృత్రిమ ప్రేమలు, మనసుల మధ్య బంధాలు తెగుతున్న కాలం, ఏక ధృవ, ఏకపక్ష పాలన. ఆర్థిక వ్యత్యాసాలు, నిరుపేద దేశాల దోసిళ్ళనిండా శవాల సమూహం. నిర్భాగ్యుల అస్తికల శకలాల మధ్య మృత్యురుతువు. ఈ దశలో గ్లోబల్ వార్మింగ్ లాగ తనలోని క్షయ ముదిరిపాకాన పడింది.

అనారోగ్యం పాలై దళంలో వుండలేక ప్రభుత్వం ఇచ్చిన అవకాపం 'జనజీవన స్రవంతి'లోకి వచ్చాడు. కాని ఎన్నో సమస్యల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. అనారోగ్యం, పూటగడవడం కష్టంగా మారింది. ఏదన్నా ఉద్యోగం చూద్దామంటే తన పేరు చెపితేనే ఎవరూ దరిచేరనీయడం లేదు.

ప్రకృతన్నా పెనవేసుకొని పోయే అభిమానం కలినాయిరా బిడ్డా అంటుండేది. తమ్ముడి కొడుకుని ఎత్తుకొనబోయి కిందపడింది. తొంటి విరిగి మంచానపడుంది. అమ్మ దీనమైన పరిస్థితి గుర్తుకు వచ్చినప్పుడల్లా దుఃఖం కట్టలు తెగేది. ఈ కన్నీళ్ళే తనకు లేకుంటేఈ మార్గం పట్టేవాడినా? మానవజాతి పట్ల మమకారం వుండబట్టేగదా.. యీ కష్టతరమైన దారిని ఎన్నుకున్నది. ఇట్లా ఆలోచించి, ఆలోచించి వుద్వేగానికి గురౌతు చిన్న పిల్లాడిలా ఏడుస్తది. ఎందరో సహచరులు భుజం తట్టి నిలబెట్టే వారు. తనలాగే అందరిదీ ఒక్కోకోణం, దుఃఖమడి, తడి చరిత్ర. ఈ తడి ఇచ్చిన స్ఫూర్తే తపంచాలు, కిట్‌బ్యాగ్ బరువులతో నిత్యం కొండకోనలు, వాగువంకల మధ్య జీవనం. పస్తులు సరే, జబ్బు చేస్తే మందులు లేని దీనస్థితి. జబ్బు చేసినప్పుడల్లా వైద్యం లేక ప్రతి చిన్న రోగం తారాస్థాయికి చేరుకునేది. చివరికి జలుబు, దగ్గు కూడా తమ ప్రతాపం చూపి సత్తాచాటుకునేవి. ఆ మధ్య కడుపునొప్పికి తట్టుకోలేక గిలగిలా తన్నుకునేవాడు కృష్టారెడ్డి. ఆ నొప్పితోటే అడవిలోనే చనిపోయాడు. తెల్లగా, బక్కపల్చగా వుండేవాడు. సిటీలో తల్లికి కబురెప్పటికి అందిందో, ఆ పేగుబంధం ఎంతగ తల్లడిల్లిందో అనుకున్నప్పుడు తీరని వ్యథ.

ఈ పరిస్థితి ఎదురైనప్పుడల్లా మనసులోనే కారల్ మార్క్స్ సెల్యూట్ చేసేవాడు. పీడితుల పట్ల, మానవ సమాజంపట్ల ఎంతో ప్రేముంటేనే గదా జీవితాన్నంతా ఖర్చుచేసి, సమాజానికి పీడన, దౌర్జన్యాలకు తావులేని జీవనానికి మార్గం చూపే సిద్ధాంతాన్ని ప్రజలకు అందించింది. కొంతలో కొంతైనా ఆ నిజాయితీ, నిబద్ధత వుండబట్టే గదా తను, తనలాంటి వారు మార్క్స్ కన్నకలలు నిజం చేయడానికి ఇటు వచ్చింది. చదువుకున్న రోజుల్లో చలం రచనలు ప్రతి పుస్తకం చదివాడు. ఆ రాతల్లోని ఆదర్శం వంపట్టించుకుని, జీవితంలో స్త్రీ జాతికి చీమకుట్టినంత హానైనా తనవల్ల కలగనీయవద్దని ప్రతిన పట్టిండు. తనతో కలిసి చదువుకున్న పిల్లనే ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.

సాహిత్యం ఇచ్చిన స్ఫూర్తితో పరస్పరం గౌరవించుకోవడం, ఇది తన పని, ఇది నా పని తారతమ్యాలు లేకుండా ఇద్దరూ ఇద్దరూ ఎవరు ఖాళీగుంటే వాళ్ళు పనులు చేసుకుంటూ పోతున్నారు. తను ఆమె బట్టలుతికిండు, అంట్లుతోమిండు ఏమీ అవమానంగ భావించలేదు. పెళ్ళినాడే పార్టీలోని పెద్దనాయకుల అడుగుజాడలో నడవాలని, అందరికి ఆదర్శంగా నిలవాలని, పిల్లలు పుడితే స్వార్థం పెరిగిపోయిద్దని, ఉద్యమంలో వుండి పిల్లల్ని పెంచడం కష్టమని భావించి, స్త్రీలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తే అనారోగ్య పరిస్థితులు సంభవిస్తాయని డాక్టర్లు ఇచ్చిన సలహామేరకు తనే ఆపరేషన్ చేయించుకున్నాడు. ప్రదర్శనలకని, ధర్నాలకని చాలాదూరం నడవాల్సి వచ్చేది. అలా నడిచినప్పుడు చాలా అలసిపోయే వాళ్ళం. అదో అంకితభావం, నచ్చిన దార్లో అలసిపోయేంత వరకు నడవడం, శ్రమించడం బాగా నచ్చేది. సంతృప్తినిచ్చేది.

పి.వి. ప్రవేశపెడుతున్న నూతన ఆర్థిక విధానంపై తడబడుతూ మాట్లాడుతున్న కాలం. వాటి వల్ల దేశంలో రాబోతున్న, జరగబోతున్న పరిణామాలకు కోట్లాది మంది భద్రజీవితాన్ని తుంచి ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ చట్రం బిగుస్తున్న కాలం. గ్లోబలైజేషన్ తెస్తున్న అనేక కొత్తకోణాలు, మారుతున్న పరిస్థితుల పట్ల జనం ఆకర్షింపబడుతూ అటు మొగ్గు చూపడంతో ఏర్పడ్డ తీరిక, కాలం చెల్లిపోవడాల డొల్లసిద్ధాంతాల పుట్టుక, మనుషులను ముక్కలు, ముక్కలుగా విభజించి చూసే పోస్టుమాడర్నిజం, ప్లాస్టిక్ మమకారాలు, టెస్ట్‌ట్యూబ్ బేబీల కేరింతలు. సర్రోగేట్ మదర్స్, ఇల్లులా గర్భసంచుల్ని అద్దెలకిచ్చే కాలం. మనుషుల మధ్య కృత్రిమ ప్రేమలు, మనసుల మధ్య బంధాలు తెగుతున్న కాలం, ఏక ధృవ, ఏకపక్ష పాలన. ఆర్థిక వ్యత్యాసాలు, నిరుపేద దేశాల దోసిళ్ళనిండా శవాల సమూహం. నిర్భాగ్యుల అస్తికల శకలాల మధ్య మృత్యురుతువు. ఈ దశలో గ్లోబల్ వార్మింగ్ లాగ తనలోని క్షయ ముదిరిపాకాన పడింది. రహస్య జీవితం సాధ్యం కాదని శరీరం మొరాయించింది. అందుకే 'జన జీవన స్రవంతి'ని ఆశ్రయించి వెలుపలికి వచ్చాక చాన దినాలకు ఆరోగ్యం కదుటపడింది.

జనజీవన స్రవంతి నడుస్తుంది, ఏదో సమ్మోహన శక్తి ఈడ్చుకొని పోతుంది. అయిష్టంగానైనా డొల్లుకుంటూ గ్లోబల్ ప్రగతిలోకి ఇమడాలని చూస్తూంది ఈ తీరికి సమయాల్లో మెల్ల,మెల్లగా మా కాపురంలోకి బిడ్డల గురించి చర్చ చొరబడింది.

"బిడ్డలు, బిడ్డలు, బిడ్డలు వద్దనుకున్నాం గదా!"

"మూర్ఖులం, చిదిమితే పాలుకారే బుగ్గలు, వచ్చీరాని నత్తిమాటలు, సుతిమెత్తని అడుగుల సవ్వడికి రాళ్ళుకూడా కరుగుతాయంటారు" అనేది.

పూర్తిగా కరిగిపోయింది నిహారిక. చర్చమొదలవుతుంది. ఇద్దరం చాలా సేపు వాదులాడుకొని మరి కొంతసేపు. మౌనంగా వుండిపోయే వాళ్ళం.

ఎవరన్నారు అద్దంకని, ఎవరు కనిపెట్టారు. బిడ్డలంటే స్వార్థమని, పక్షుల్నిచూడండి దేశాల్నే కాదు ఖండ, ఖండాలు దాటి చమటోడ్చి ప్రయాణం కట్టివస్తాయి. ఎంత శ్రమచేస్తాయి, అన్న పానీయాలు మాని పిల్లల కడుపులు నింపే కష్టమేనా స్వార్థమంటే" అనేది.

ఎన్నోసార్లు రెండుగా విడిపోయాం. మళ్ళీ కలిసే వాళ్ళం. కలవడం ఎవరికో భయపడికాదు. ఏదో అనుకుంటారని కాదు. చర్చలు, చర్చలు రాత్రీ పగలు, సాయంత్రపు అస్తమయాలు. వాగుల దగ్గర, వంకల దగ్గర చర్చలు. చర్చలు తేలకుండానే ప్రయత్నాలు మొదలైనాయి. ఎన్నో వైఫల్యాలు గాయాలైపోయాం.

చెట్లకు అంటు కట్టినట్టు మనుషుల్లోనూ వుంటే బాగుండుకదా, అంటు అంటుగురించిన ఎన్నో పద్ధతులు, మనుషుల్లోనూ అంటుకట్టే పద్ధతి 'డోనర్', నూతన ఆర్థిక పరిణామాల్తో పాటు నూతనంగ డోనర్స్ పుట్టుకొచ్చాను. సంతానం లేక బాధపడుతున్న వారికి ఇదో సదవకాశం, మనుషుల్లోను అంటుకట్టే పద్ధతి. "ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ గురించి మాట్లాడుతున్నంత తేలిగ్గ కృత్రిమ గర్భధారణల గురించి కుటుంబాల్లో మాట్లాడుకోవడం కన్పిస్తుంది" అనేది.

"జీవితానికి అర్థం ఏమిటి? తన కోసం తను బతకడమేనా, పిల్లలు కని తల్లిదండ్రుల పెళ్ళాం రోగాలు, రొష్టులకు ఇక బతికినంత చాల్లే అని విసిగివేసారిపోయి కడతేరిపోవడమేనా చెప్పు" అనేవాడు.

"బందాల్ని తెంచుకుని బ్రహ్మచారిలా బ్రతుకుతూ ప్రజలకోసం పనిచేయడంలో స్వార్థం లేదా? పెత్తనం కోసం, గ్రూపు రాజకీయాలు, హత్యలూ ఏ ప్రజలకోసం ఎవర్ని వుద్ధరించడానికి. అందరూ అదేదారిన పడితే మరి మనిషి మనుగడ? మానవజాతి అంతరించి పోవడమేనా, పిల్లలు స్వార్థానికి ప్రతీకలు అని పిల్లలు వద్దనుకున్న వాళ్ళే పిరికివాళ్ళు, భయస్తులు" అన్నది మళ్ళీ తనే

"మానవీయ కోణం నుంచి తర్కించి, విశ్లేసించాలి. గుడ్డెద్దు చేలోపడినట్లు గొర్రెదాటుడు పద్ధతి ఏ సమాజానికి మంచిది కాదు" అన్నది.

"వాళ్ళ చిన్ని, చిన్ని పాదాలు గుండెలను మెత్తగా, వత్తుతూ, వాళ్ళు కొట్టే కేర

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం-కవివారం'లో కవులు పాల్గొని చదివిన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం..

నిర్వహణ
-కందుకూరి శ్రీరాములు
-బెల్లంకొండ సంపత్ కుమార్

పాలమూరుజిల్లా కవుల నిలయం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

పుస్తకావిష్కరణలో అతిథులు.

(నేటినిజం ప్రతినిధి)

పాలమూరు జిల్లాలో అనేకమంది కవులు ఉండడం నిజంగా పాలమూరు జిల్లా చేసుకున్న అదృష్టమని మహబూబ్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సామాజిక సమస్యలను చిత్రికపట్టడంతో పాటు వర్తమాన అంశాల్ని ఒడిసిపట్టుకుని కవిత్వం రాయడమే కవి యొక్క పని అని అన్నారు. లుంబిని పాఠశాల, మా ఆకృతి హైస్కూల్, పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 28 న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవిసమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా, పుస్తకా విష్కర్తగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాలమూరు కవులు ఉధృతంగా కవితలు, పాటలు రాశారన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు పాత్ర తక్కువేమి కాదన్నారు.

ఉగాది కవిసమ్మేళనాన్ని లుంబిని పాఠశాల ప్రతి సంవత్సరం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రచయిత పొర్ల లింగప్ప రచించిన "పరమాత్మ దర్శనం", నాగం గోపాల్ రెడ్డి రచించిన "యువ శతకం" పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, గిన్నిస్ రికార్డు హోల్డర్ డా. వంగీపురం శ్రీనాథా చారి "పరమాత్మ దర్శనం" పుస్తకాన్ని సమీక్షిస్తూ పరమాత్మ దర్శనం ఆధ్యాత్మిక ఆణిముత్యమని, ఇందులో చాలా విషయాలు రచయిత చెప్పారన్నారు. "యువ శతకం" పుస్తకాన్ని డా.వెల్దండ వేంకటేశ్వ రరావు సమీక్షించారు. సభకు అధ్యక్షత వహించిన కె. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరా లుగా లుంబిని పాఠశాలలో ఉగాది కవి సమ్మేళనాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా ఎంతోమంది యువకవులను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విశిష్ట అతిథి, ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది కవిసమ్మేళనం అంటేనే లుంబిని పాఠశాల గుర్తుకు వచ్చేటట్లు కవులు కూడా కవిత్వాన్ని చక్కగా ఆవిష్కరిస్తున్నారన్నారు.

కవిత్వం రాయడం ఆషామాషీ విషయం కాదని అది ఎంతో కష్టమని తెలిపారు. అలాగే శ్రీ విశ్వావసు సంవత్సర ఉగాది పురస్కారాలను ప్రముఖ కవులు మహ్మద్ ఖాజామై నోద్దీన్, డా. చిక్కా హరీష్ కుమార్ లకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు పాఠశాల కోఆర్డినేటర్ జి.రఘు, పుస్తక రచయితలు పొర్ల లింగప్ప, నాగం గోపాల్ రెడ్డి, కార్యక్రమ సంయోజకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు. ఈ కవిసమ్మేళనంలో ఉమ్మడి జిల్లా నుంచి అరవైమందికి పైగా కవులు కవితాగానం చేశారు. పాల్గొన్న ప్రతి అందరికీ మెమెంటోలతో సన్మానం చేశారు.

'విశ్వావసు ఉషస్సులు' పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణలో గంప ఉమాపతి, కె.వి.గోపాలాచార్య, దాస్యంసేనాధిపతి, వైరాగ్యం ప్రభాకర్, నగునూరి రాజన్న.

(నేటినిజం ప్రతినిధి)

విశ్వావసు ఉగాది ప్రజల జీవితాలలో ఉషస్సులు నింపాలని, కొంగ్రొత్త ఆశలతో మానవాళికి శుభాలను చేకూర్చాలని ప్రముఖ కవి రచయిత విమర్శకులు డా.అమృతలత జీవన సాఫల్య పురస్కార గ్రహీత దాస్యం సేనాధిపతి అన్నారు .ఉగాది పర్వదినాన్ని పుర స్కరించుకుని కవ,భాషో పాధ్యాయులు కె.వి.గోపాలాచార్య రచించిన విశ్వావసు ఉషస్సులు పుస్తకాన్ని ఆదివారం రోజున కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డ్ కాలనీలోని తమ స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ,అందరూ సుఖ శాంతులతో జీవించాలని అభిలషించారు.భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవులు గంప ఉమాపతి, నగునూరి రాజన్న పాల్గొన్నారు.

కామారెడ్డిలో 'పద్యదర్శిని' పుస్తకావిష్కరణ

కామారెడ్డిలో గంగా ప్రసాద్ రచించిన పద్యదర్శిని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ జి లచ్చయ్య

(నేటినిజం ప్రతినిధి)

మార్చ్ 28న కామారెడ్డి లోని సీనియర్ సిటిజన్స్ ఫోరం లో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి రచయిత ఎనిశెట్టి గంగా ప్రసాద్ రాసిన పద్యదర్శిని పుస్తకాన్ని ప్రముఖ రచయిత కాలమిస్ట్ డాక్టర్ జి లచ్చయ్య ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగఫూర్ శిక్షక్ సభా అధ్యక్షత వహించగా డాక్టర్ నమిల కొండ సునీత పుస్తక సమీక్ష చేశారు గ్రంథాలయ మాజీ చైర్మన్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పున్న రాజేశ్వర్ పాల్గొని మాట్లాడారు ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్ మాట్లాడుతూ ఇనిశెట్టి గంగా ప్రసాద్ బాధ్యతగా రచనలను చేస్తున్నారని కీర్తించారు ఈ కార్యక్రమంలో తెరవే కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్ జిల్లా ఉపాధ్యక్షులు మంద పితాంబర్ నాగభూషణం కాశ నరసయ్య కాసర్ల రామచంద్రం తిరుపతిరావు సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో పలువురు కవులు తమ కవితా గానాలను చెయ్యగా అందరిని సన్మానించడం జరిగింది.

పల్టీ కొట్టిన ప్లైట్!

అక్కడా మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత
మరిమనుగడ నిల్పుకోదు ఏకాగ్రత
మంచు కప్పుకున్న రన్ వే నేల
వేగంగా వీచేశీతల గాలుల హేల
గగనాల్లో తేలి
గమ్యాలు చేర్చే ప్లైట్ పల్టీ కొట్టదా?.
ఈ జీవితమూ అంతే తమ్ముడూ!.
పెన్ను రీఫిల్ అంత రాబడికి
ఈఫిల్ టవరంతా
అప్పుల సందడి దేనికి?
అప్పు .. కార్చిచ్చు
కాల్చి బూడిద చేస్తుంది
అప్పు ...ఊబి
దిగబడితే నిలువునా ముంచేస్తుంది
అటు వైపు వెళ్లమాకు తమ్ముడూ !
జల్సాలు,సరదాలు,
వ్యసనాలకు బానిసైన
వైఫల్యం కారాదు
కలలు,ఆశలు,
బరువు బాధ్యతలు బిబతుకంటే
సాఫల్యం కావాలి.

-రమేశ్ నల్లగొండ
8309452179

నిన్ను నీవే

ఆకలి తీర్చికోలేని.
కడుపేద అమ్మ తనకై
తను పొట్టనింపుకోలేదనే బాధకన్న
శిశువైన నీవు ఆకలితో
ఎంతగ అలమటిస్తున్నావోనని.
లోలోన భరించ లేనంత వేదన
నీ ఆకలి రోదనల చప్పుళ్లు.
తన గుండె గదుళ్లను పిండినప్పుడు.
తల్లడిల్లిన తల్లి కడుపు తీపి.
అమ్మ నాల్గు బుక్కలు నోట్లో
వేసుకుందంటే అందులో సగం.
శిశువు కోసమే(నీ కోసమే)నని.
తెలుసుకునేదెందరో (ఎప్పుడో)
శిశువుగ నిను నిద్రబుచ్చాలంటే
అమ్మ ఎన్నిరాత్రులు కనురెప్పలు.
మాయక కాపుకాయాల్సివచ్చిందో.
నీవు ఇంతగ యెదగటానికి
శిశువుగ అమ్మరొమ్ము చీకి
(ఇంతగ) ఎంతగానో
ఎదిగినానని మర్చి.
యెదమీదే గుదిబండైనప్పుడు
అమ్మ రక్తాన్ని పాలరూపంలో
పీల్చినానని గుర్తురాలేదేమో?.
నడుమంత్రం సిరులోలకగానే
నడవలేని స్థితిలో
నడివీధికి విసిరేసినానని
అనుకుంటివేమో
అమ్మను కాదు విసిరేసింది
నిన్ను నీవే నడి బజార్లోకి
ఈడ్సుకున్నానని తెలుసుకో.

-యరకల యాదయ్య.
9866468979.

మాట్లాడుకోవాలి మరి

నువ్వు నేను మాట్లాడుకోవాలి
మాట్లాడుకుంటేనేగా
మౌనం బద్దలయ్యేది
నిజం తేటగా కనిపించేది
అద్దంలో నిన్ను నీవు చూసేది
నిన్ను నేను చూసేది
నన్ను నీవు చూసేది
పారుతున్న సెలయేరు
నేలతో మాట్లాడితేనేగా
పచ్చపచ్చగా పంటలు వచ్చేది
సూర్యుడు నేలతో మాట్లాడితేనేగా
వెల్తురు పరుచుకునేది
అమ్మ పనులతో మాట్లాడితేనేగా
ఇంటి వెలుగు పూసేది
రాజులు మాట్లాడుకుంటేనేగా
రాజ్యాల సత్సబంధాలు పెరిగేవి
భావాలను విప్పి చెప్పేది మాటే కదా
బాధరా బందీలను తొలగించేది
మాటే కదా
మాటలేని
మౌనం శిథిలంతో సమానం
మాట ఆంతర్యం
చీకట్లను చీల్చగలదు
దిగులు చీకటిపై వెలుతురు
పూహిస్తుంది.
లోకపుదివ్వె వెలిగేది మాటే

-గుండెల్లి ఇస్తారి
9849983874

కంశ్రీ

ఒక్క 'శ్రీ'
నాకెందుకు
పక్కన 'శ్రీ శ్రీ' ని చేర్చి
పలుకుడి మూడున్ !
చక్కంగా 'శ్రీశ్రీశ్రీ'
ముక్కంటియగుదుననుచును
మురుచును 'కంశ్రీ' !!.

-కందుకూరిశ్రీరాములు
9440119245

ప్రపంచ సంగీత పక్షి

చంచల చలన కాలం
60 పేర్లు మార్చుకుంటూ ,
అపరిచితంగా వచ్చినా
కోయిల పేరే మార్చుకోదు
రంగు మార్చుకోదు
రాగం మార్చుకోదు
ఈ కలికాలం విశ్వాసములోనూ
విశ్వసనీయ పక్షే కోకిల.
అదే పంచమ రాగం
అదే నల్లటి రంగు
అదే వగరు వగరు మావి చిగురు
ఆతివబి
పక్కన పండు ఉన్నా
తీపి రుచి గొంతుకు పడని పక్షి
నిష్ఠా గరిష్ఠ
నిగ్రహ యమ నియమ పక్షి
మేధావి తండ్రి చతుర్ముఖ బ్రహ్మ
కాకి అనుకుని-
కోకిలకు నల్లటి రంగు వేస్తే శ్రీవాణి
విరించి పొరపాటు సవరించి
కంఠంలో మధుర రాగం నింపింది
తండ్రి మతిమరపు!
ఆహా !మాతృ ప్రేమ!.
మా నానమ్మది నల్లని రంగే
శ్రీలక్ష్మి ప్రాణలోల అంటూ రాగం
తీస్తూ రామ రామ శతకం పాడితే
ఊరుఊరు ఊరంతా చావడికి
వచ్చి పెద్ద చాపలు పరుచుకుని
అర్ధరాత్రిని వరకూ శ్రోతలే.
మా నానమ్మ అభిమాన పక్షి
కోకిలే
ప్రపంచం ఇష్టపడేది కోకిలనే
ఇంకో గొప్ప విషయం!
మనం వినాల్సిందే
అబ్బో! కోకిల కూ కూ రాగాలు
వింటూ
బాలలు అనుకరిస్తున్నారు
కోకిల గురువు!
పిల్లలు శిష్యులు !
కాదు కాదు
రేపటి సంగీత విద్వాంసులు
భవిష్యత్తులో
"పాడుతారు తియ్యగా "
కోయిల అంటే
ఏమనుకున్నారు
ప్రపంచ సంగీత పక్షి
అయినా ఎవరైనా
పేరు పెట్టుకుంటారా!
మా మనుమరాలు
పేరు కోకిలే
కోకిలకే సంగీతం
నేర్పగలదు

- కందాళై రాఘవాచార్య
8790593638

నానీలు

కడుపులో వున్నప్పుడు తంతే
బాధ లేదు
బయట వుండి తంతేనే
నరకం!

కొడుకు
బొగరంలా తిరుగుతున్నాడు
జాల ఏమిటి?
నిరుద్యోగం.

కవిత అంటే
కలత రేపేది కాదు
ధైర్యానికి
చిగురు తొడిగేది!

- మసన చెన్నప్ప
సెల్:9885654381

ఉగాది

ఉగాది పండుగ
ఉరుకులు పరుగులతో
ఊరందరికీ ఉత్సాహం నింపేలా
వచ్చింది.
వచ్చింది ఉగాది
తనలో ఇమిడిన షడ్రుచులను
పంచడానికి.
పులుపు
చేదు
వగరు
తీపి
ఉప్పు
కారం
లాంటి పలు రుచులను
సమ్మేళనం చేసి
తన పచ్చడితో ప్రజలకు
మంచి సందేశాన్ని పంచుతూ
రానేవచ్చింది ఉగాది.
పలు రుచులను
పంచుతున్న ఉగాది ని చూసైనా
నేర్చుకోవాలి
మనుషులంతా ఒక్కటేనని..
అందరు కలిస్తేనే అది సమాజమని.
మరి
మనలో మనకు బేదాలెందుకు
వాడు మావాడు
ఈడు మీవోడూ.....
అనే
ప్రాంతాల బేదమెందుకు
కులమతాల కుంపట్లెందుకు.
ఏ దేశం లోనూ లేని విదంగా
మంచి సందేశాలను పంచే
మన ప్రతి పండుగ మనకు గర్వకారణమే
ప్రతిదీ మనిషికి
ఒక జ్ఞానాన్ని ప్రసాదిం
సమాజ ప్రగతి వైపు
నడిపించే శక్తి ఉన్నదే.
అవును
నడుద్దాము
మన పండుగలనే ఆదర్శంగా తీసుకుని.
రుతువులు మారినట్లుగానే
మన మనసులు మార్చుకుందాము
కుట్రలు కుతంత్రాలు తీసేసి
మంచి మనుషులుగా
మారుదాము.
ఉగాది పచ్చడిలోని
పలు రుచుల లాగే
ఈ సమాజానికి
ప్రతి ఒక్కరూ అవసరమే....
ఎవరూ తక్కువ కాదు
ఎవరూ ఎక్కువ కాదు..
అందరూ కలిస్తేనే
సమసమాజం అవుతుంది.
ఏ సనాతన ధర్మం చెప్పలేదు...??
ఒకరు ఎక్కువ
ఒకరు తక్కువ అని.
ప్రతి మనిషీ గొప్పవాడే
తను చేస్తున్న వృత్తి ప్రకారం.
ఒకరు బట్టలు నేస్తే
ఇంకొకరు చెప్పులు కుట్టారు
ఒకరు కుండలు చేస్తే
ఇంకొకరు నాగల్లు
ఇనుప పనిముట్లు చేసారు
ఒకరు వ్యవసాయం చేస్తే
మరొకరు వారికి
కావలిసిన పనిముట్లు అందించారు.
ఒకరు క్షవరాలు చేస్తే
మరొకరు బట్టలుతికి
మురికిని ప్రారదొలారు.
ఇలా.....
ఒకరు చేసిన వస్తువు
ఇంకొకరు వాడకుండా ఉండలేరు.
ఒకరి శ్రమ
ఇంకొకరి అవసరం తీర్చేదే.
ముడిపెట్టేసాడు ఆదేవుడు ఏనాడో..!!
ఒకరితో ఇంకొకరికి.
ఒకరు లేకుండా
ఇంకొకరు బ్రతుక లేరు
అందరూ కలిసే ఉండాలి
ఉగాది పచ్చడిలా...!!

-నాగెల్ల దేవానంద్
9820 277 219

అంశం: "మణిపూర్ మంటలు" 2024 జనవరి నుండి పేస్ బుక్ "అమరావతి సాహితీ మిత్రులు" గ్రూపులో కవిత్వం వర్క్ షాపులు నిరంతరాయంగా డా. రావి రంగారావు నిర్వహిస్తున్నారు. 025 వారం వారం కవితల వర్క్ షాప్ 9 కి ఇచ్చిన అంశం "మణిపూర్ మంటలు". ఈ వర్క్ షాప్ కోసం అయిదు పద్యాలు కాని అయిదు మినీ కవితలు కానీ ఒక వచన కవిత కానీ ఒక గేయం కానీ పంపండని కవుల్ని కోరడం జరిగింది. ఈ వర్క్ షాప్ 9 కోసం ముప్పై మందికి పైగా తమ కవితలు పంపించారు. అందులో ఉత్తమంగా ఉన్న 9 కవితలు ఎంపిక చేయడం జరిగింది.

వచన కవితలు

పంచభూతాల సాక్షిగా
భూత గణం
కరాళ నృత్యం చూపించింది,
మూడోకన్ను తెరవలేని
దిగంబరత్వం
మౌనంగా ఊరేగింది...
సమాజం
జనారణ్యంలో
గట్టిగా రోదించింది,
మానవత్వం
సిగ్గు బరువుతో
తల ఎత్తుకోలేక పోయింది...
మణి పూర్
జాత్యహంకార మంటల్లో
కాలి "పూర్ మణి" అయ్యింది,
వెలుగులు నిండాలి
మంటలు చల్లారి
వైరాల చీకట్లు తొలగాలి

-గోలి

పూర్ సిస్టర్
"జువెల్ ఆఫ్ ఇండియా"
"కలికి తురాయి" అని
పిలిపించుకున్న మణిపూర్,
కుల రాకాసి బాహువుల్లో చిక్కి
మత కార్చిచ్చు మధ్యలో
మండుతూ వుంది...
రెండవ ప్రపంచ యుద్ధంలో
శత్రువుల బాంబుదాడుల మంటలను
వీరోచితంగా
ఎదుర్కొన్న మణిపూస?
ఏడుగురు అందమైన
అక్క చెల్లెమ్మల సరసన
ఆనందంతో ఉండే "కాంగ్లీ పాక్"
నేడు అంతర్యుద్ధపు కత్తి అంచులపై
రక్తమోడుతున్న పాదాలతో
నిలబడి ఉంది...
జనాన్ని
మతం మత్తులోకి నెట్టేసి,
మానవత్వాన్ని నగ్నంగా ఊరేగిస్తూ..
సోదర భావాలను
సజీవ దహనం చేస్తూ..
అడవి తల్లుల సంతతిపై
మాన భంగాలు జరిపిస్తూ..
ప్రజల్లో పైశాచిక ప్రవృత్తులను
ప్రేరేపిస్తున్న "రాక్షసుల"
క్రూరపు కోరల మధ్యచిక్కి
నలిగి పోతున్నది...
ప్రపంచానికి 'పోలో'ను
పరిచయం చేసింది,
గొప్ప గొప్ప క్రీడాకారులను
దేశానికి ఇచ్చింది,
కానీ రాజకీయ చదరంగంలో
'నాక్ ఔట్" అయి పోయింది..
మణి పురి నృత్య భంగిమల
సౌరభాలతో
దైవాన్ని ఆరాధించే దేవ భూమిలో,
సైతానుల కరాళ నృత్యహేల
తాండవమాడుతూ నేడు..
ఓ అధికారపు దురాశా వాదులారా,
మనుషుల భావోద్వేగాల మంటలలో
చలి కాచుకోవడం మానేయండి.
లేదా?
కళింగయుద్ధం తరువాత
"అశోకుని" లాగా
తెగిపడిన దేహాలు,
వితంతు స్త్రీల రోదనల మధ్య,
మూడు కాళ్ళు విరిగి,
ఒరిగి పడివున్న సింహాసనమే
మీకు కూడా మిగులుతుంది....

-శ్రీనివాస శాస్త్రి

ఉన్నతంగా బతుకుదాం?!!

అప్పుడు?.
జుట్టుకు పన్ను వేస్తే
గడ్డాలు పెంచుకున్నం,
బొట్లు పెట్టుకుంటే
ఇక్కట్లు పడ్డం...
విజయనగర రాజుల కాలంలో
విజయ గర్వంతో పొంగిపోయినం
కదన రంగంలో శత్రువులను
ఖంగు తినిపించిన
కాకతీయ రాజుల
అందదండలతో బతికి బట్ట కట్టినం
పోరాటాలకు మేటియైన
మరాఠా యోధుడు శివాజీ?
శత్రువులను
గజగజ వణికించిన
రాణాప్రతాపులూ?
మనలో నుంచే ఉద్భవించారు
మత ఛాందసుల ముందర
నగ్నంగా బతుకమ్మ
లాడించిన ఉదంతం
హృదంతరాల్లో
ఆరని అగ్ని కణమై
ఇప్పటికీ రగులుకుంటుంది
ఇప్పుడు?
మణిపూర్ లో
మణిపూసలు రాలిపోతుంటే
మళ్ళీ బొట్టు పెట్టుకుంటం,
మమ్మల్ని వదిలి
పెట్టమంటున్నం...
మానవ మనుగడకు
ఉపయోగపడక
మారణహోమాన్ని సృష్టిస్తున్న
మతం మన కెందుకు?
మన మంచి కొరకు
నిర్మించుకున్న మత కంచె
మనల్నే మట్టు పెడుతుంటె
మతాన్ని ప్రక్కన బెట్టి
మానవత్వమే అభిమతంగా
ఉన్నతంగా బతుకుదాం

-తోట వెంకటేశ్వరరావు

బ్రతికించు
సఖ్యత యొక్క చేతిని విడిచి ,
తప్పటడుగు వేసింది మణిపురి.!
చక్కటి తన బరువును
కోల్పోయింది
మానవత్వపు సిరి
రాక్షస చర్యను చూడలేక
భరతమాత ధరించింది
చీకటి అద్దాలని.!
వినూత్నంగా
దేవతలను నగ్నంగా
ఊరేగించడం జరిగింది.!
శాంతి భద్రతలను
కాపాడవలసిన
పోలీసుల కారు చెడిపోయింది.!
మరో పీడకలకు ప్రాణం
పోసి పణికిపోయింది
మణిపురి.!
ఏళ్లు గడుస్తున్నప్పటికీ
కక్షల ఖాతా
తిరగ రాయబడుతూనే ఉంది.!
ఇకనైనా ఆలోచించండి...
ఐకమత్యం అనే ఉప్పు లేనిదే
సామరస్యాన్ని
వడ్డించలేమని తెలుసుకోండి.!
మంచుకన్నా చల్లనైనది
శాంతి...
మనుషులంటే భయం
దానికి...
ప్రేమతో చేరదీస్తావో...
లేక శక్తితో తరిమి కొడతావో...
అంతా నీ చేతుల్లోనే
ఉంది.!
మత హోమాలతో
నాగరికత అనెడి ముస్తాబును
చెదరగొట్టకు .!
కలకాలం చెంత నుండు అండ కాదు
రాజకీయము .!
కలనైనా చేరదీయకు
హింసా మార్గమును.!
ప్రతి ఉదయాన్ని
నవ్వులతో వెలిగించు .!
ఐక్యరాగానికి సారథి
నీవు.!
సఖ్య గీతాన్ని
బ్రతికించు.!

-లీలాకృష్ణ.

మణిపూర్ మంటలు.
మణిపూర్ ను నేను.
ఏడుగురు అక్కా చెల్లెళ్లలో మణిని నేను.
పార్థుడు చిత్రాంగదల ప్రేమగాధను
నేను.
కొండల మధ్య వికసించిన
కమలాన్ని నేను.
మణిపూర్ ని నేను.
దేవతలు మనుషులపై
యుద్ధం ప్రకటించిన నేలలో
శాంతి కపోతాన్ని ఎగురవేసే చిరు
ఆశను నేను.
ఎడతెగని ఆర్తనాదాల్లో
నిశబ్దాన్ని వినే
చెవిటి చిరునవ్వును నేను.
అచ్చయ్యే అబద్దాలలో
అమ్ముడుపోని అక్షరాన్ని
అక్కున చేర్చుకునే కవిని నేను.
కుందేలు నక్కలుగా
మార్పిడి జరిగిన చోట,
మానవత్వాన్ని ఆశించే
నగ్న ఊరేగింపు నేను.
నగ్న మీడియా పూతనలను,
శవరాజకీయ కంసులను అడ్డుకునే,
కృష్ణుని రాకకై ఎదురుచూసే
కురుక్షేత్రాన్ని నేను.
తలలు తెగి రాలుతున్న వేళ
తెగలుగా తనువొదిలి
మనిషి గా మరలిరావాలనే
మనసు నేను.
ఈ సారి ఉషోదయం
ఈశాన్యాన జరగాలని
ఎదురు చూసే శిఖరాన్ని నేను.

-ఎనికేపల్లి శివకుమార్

మణిపూర్ మంటలు
మతం మత్తులో జోగుతూ
విరబూస్తున్న కత్తుల
కుత్తుకలు కత్తిరించలేక
అతిపల నగ్న ప్రదర్శనలను
వీరత్వంలా సందర్శించే
మద గజాలను అణచలేక
కీచక పర్వాలను గాంచలేక
సంస్కృతీ వృక్షాన్ని కబళించే
చీడ పురుగుల పీడ తాళలేక
ఛిద్రమవుతున్న కొండ బ్రతుకుల
చిత్రాలకు జీవనరంగులు అద్దలేక
రాజకీయరంగులను పొదువుకోలేక
ఆటవిక జీవనాల ఆలింగనాన్ని
వదలలేక
ఆక్రోశిస్తున్న అవని వేదన కనలేక
పైశాచికత్వం వీర విహారానికి
మానవత్వం మరుగున పడి
మణిపూర్ మణిద్వీపం లా
మత చిచ్చుల్లో వెలిగిపోతుంది
కరుణ రసం కనుమరుగై
కదన రంగాన్ని స్ఫురింప చేస్తుంది
నియంతృత్వ ధోరణులతో
సాగే నిరంకుశ పాలనలో
గాయాలకు పైపూతలా
రాజకీయం ఊసరవెల్లిలా
రంగులేవో మార్చేస్తూ
కంటితుడుపు చర్యలా సాగుతుంది
రక్షణకవచంలా నిలువలేని
రాజకీయ కోటలు పేక గోడలే
ఏనాటికైనా,
మతాల ముసుగులు చీరేద్దాం
అభిజాత్యం పోరును ఆణిచేద్దాం
కత్తుల కవాతులు ఆపేద్దాం
మానవత్వమే మనందరి
అభిమతమని చాటేద్దాం
సమైక్యతా నినాదంతో సాగేద్దాం
మణిపూర్ అంటే
భారతీయహారంలో
మణిపూసని గుర్తిద్దాం

-మేడిశెట్టి సుభద్రా కృష్ణ

ఊచకోత
ఏ కుటిలత్వము బిగించిన ఉచ్చో..
మానవత్వానికే మరణ దండన వేయబడింది అక్కడ..!
ఏ స్వార్థం పెట్టిన మంటలో...
రగులుకొన్నది రత్నగర్భ
నీతి కాదు యుద్ధ నీతి కాదు
ప్రజాస్వామ్య రీతి అసలే కాదు
దుష్టత్వపు పైశాచిక కరాళ నృత్యము అది..!!
అధికార దాహమునకు
జాతిజాడ్యము ఊతమైన వేళ...
నలుదిక్కులా హాహాకారాలు
పసిమొగ్గల ఊచకోత
పడుచుల నగ్నవూ రేగింపులు ...
కత్తులు తూటాలు కూడా
సిగ్గుతో తలలు వాల్చేసిన దుష్ట ఘాతకము..!!
రెక్కలు తెగిన ప్రజాస్వామ్యము
రక్తంలో తడిసిన వీధులు
మూగబోయిన దిక్కులు
మనిషి చేయి వీడిన ధైర్యం.
ఆక్రోశిస్తున్న అక్షరాలు..!!
రత్నాలతో అలంకరించబడిన భూమి
నిండా
నేడు రక్తపు మరకలు
పచ్చని హృదయముతో
ప్రేమకు ఆలవాలమైన
ఆ నేలతల్లి చుట్టూ
వీడని దుఃఖపు పొగలు..
ఆనందపు జాడ కానివ్వక..
రత్నగర్భ మణిపూర్ మోముస
నిండు వెలుగుల నవ్వులు విరిసేది
ఎప్పుడో..!!

-ఎస్. ముంతాజ్ బేగం

మణిపురం మండుతుంది..
నిఘంటువులో కూడా
దొరకని అద్భుత పదంలా..
ఎడారిలో కనిపించని నీటి చెలమలా..
అమావాస్య నాడు కనిపించని
చలువరేడులా మణిపురంలో
మృగ్యమయ్యింది
నేడు శాంతి.. సామరస్యం..
మానవుల
జాత్యహంకార శరాఘాతాలకు
రెక్కలు తెగిన పక్షిలా
మానవత్వం
బావురుమంటుంటే..
అనైతికతే ఆయుధమైన చోట
విలువలకు వస్త్రాపహరణం
జరుగుతుంటుంటే..
కాళ్ళు తెగొట్టిన ధర్మం
కదలలేక కన్నీరు కారుస్తుంది...
అధర్మపు సంకెళ్లకు బందీ అయిన
విలువల కరాలు కలవరపడుతుంటే..
అవినీతి అందలమెక్కినచోట
న్యాయం నవ్వుల పాలవుతుంటే..
ఆడదంటే ఆటబొమ్మగా ఎంచుతూ
అనైతికతో బలి చేస్తుంటే..
మణిపురం మండుతుంది..
భారత రత్నమని ముద్దుగా పిలవబడ్డ
అందాల నగరం
ఆరని కులచిచ్చుల
ఉచ్చులో చిక్కి తగలబడుతుంది..
మనిషిలోని అమానుషత్వం
వెయ్యి తలల కాలసర్పమై
విరుల భూమిపై విషం కక్కుతున్నా..
పట్టించుకోని నిర్లక్ష్యానికి..,
అణువణువునా
రగులుతున్న స్వార్థ జ్వాల...
తరతరాలుగా పెంచుకున్న
సౌభ్రాతృత్వపు వనాన్ని దగ్ధం చేస్తున్నా..
బాధ పడని స్వార్థ బుద్ధికి..
మణిపురం మండుతుంది..
సామరస్యపు సిరులను పండించిన నేల
కుటిల రాజకీయ జూదరుల సాక్షిగా
వల్ల కాదు అవుతున్నా..

అమ్మ

అమ్మ! అక్షరముల రాశి! అమల చరిత!
కరుణఁ జూపుము నా తల్లి కమలనేత్రి!
చిన్న పద్యాల కూర్పులో చిత్కళొసఁగి,
వ్రాయ నేర్పుము వేగమే వాణి! దయతొ.

-సుగుణాదేవి
సెల్: 9010480955

చలించని అమానవీయతకు..
మణిపురం మండుతుంది.
ఉబుకుతున్న కన్నీరు
ఆరని అగ్ని జ్వాలలనార్పలేక
నిస్సహాయ మౌతుంటే..
బూడిదవుతున్న ప్రాణాలు
రాక్షసత్వానికి చిరునామా
లవుతున్నా..
పట్టించుకోని అసుర బుద్ధికి
మణిపురం మండుతుంది..
అద్భుత నాట్య కళకు
ఉసురులు పోసిన
సుందర నగరం
నేడు కళావిహీనమై
ఉనికిని కోల్పోతుంది.
అక్కడ అమృతనం అబాసు పాలై
నగ్నంగా ఊరేగించబడి
జాతి పరువును సమాధి చేస్తున్నా..
చోద్యం చూస్తున్న
మదాంధుల సాక్షిగా
మణిపురం మండుతుంది.
అనైతికత్వం రావణ కాష్ఠమై
అంతటా రగులుతుంటే
మణిపురం మండుతుంది
కాదు కాదు మానవత్వం
తగలబడుతుంది.

-మైథిలి

ఉగాది

ఉగాది పండుగ
ఉరుకులు పరుగులతో
ఊరందరికీ ఉత్సాహం నింపేలా
వచ్చింది.
వచ్చింది ఉగాది
తనలో ఇమిడిన షడ్రుచులను
పంచడానికి.
పులుపు
చేదు
వగరు
తీపి
ఉప్పు
కారం
లాంటి పలు రుచులను
సమ్మేళనం చేసి
తన పచ్చడితో ప్రజలకు
మంచి సందేశాన్ని పంచుతూ
రానేవచ్చింది ఉగాది.
పలు రుచులను
పంచుతున్న ఉగాది ని చూసైనా
నేర్చుకోవాలి
మనుషులంతా ఒక్కటేనని..
అందరు కలిస్తేనే అది సమాజమని.
మరి
మనలో మనకు బేదాలెందుకు
వాడు మావాడు
ఈడు మీవోడూ.....
అనే
ప్రాంతాల బేదమెందుకు
కులమతాల కుంపట్లెందుకు.
ఏ దేశం లోనూ లేని విదంగా
మంచి సందేశాలను పంచే
మన ప్రతి పండుగ మనకు గర్వకారణమే
ప్రతిదీ మనిషికి
ఒక జ్ఞానాన్ని ప్రసాదిం
సమాజ ప్రగతి వైపు
నడిపించే శక్తి ఉన్నదే.
అవును
నడుద్దాము
మన పండుగలనే ఆదర్శంగా తీసుకుని.
రుతువులు మారినట్లుగానే
మన మనసులు మార్చుకుందాము
కుట్రలు కుతంత్రాలు తీసేస

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1428వ రోజు 'కవిత్వమొక తీరని దాహం' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'కవిత్వమొక తీరని దాహం' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం. -సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సవ బాహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు,9441046839

నా కవిత్వం

కవిత్వం
ఒక సుమధుర రూపం
ప్రకృతి కాంత
ఊహాతీత రూపం
నిత్యం అక్షరాలతో చేసే
ఆలోచనల సేద్యం
ఒంటరిగా ఉన్నప్పుడు
నన్ను పలకరించే నేస్తం
నా అంతరంగాన్ని మదిస్తూ
నా ఆలోచనల్ని పరిశోధిస్తూ
విశ్వాంతరాళాలని శోధించే
హృదయ నేత్రం
జ్ఞాపకాల ఒడిలో
మనసుపొరల్లో
పొంగిపొర్లే భావావేశం
ఆలోచనల జడిలో
గుండెగదిలో ఉప్పొంగే
నదీ ప్రవాహం
ఊహల ఊయలలో
అలసిన మనసుని
ఊరడించే నేస్తం
ఊసుల వెల్లువలో
గుండె గాయం మాన్పే మంత్రం
పదబంధాల అనుబంధంలో
పెల్లుబికిన భావుకత్వం
అనుభవాల బడిలో
అనుభూతుల సవ్వడిలో
కాలంతో పయనిస్తూ
నా కలం
కవితా వస్తువు ఏదైనా
నా మనోఫలక అటకమీద
దాగిన అందమైన అక్షరాలని
గమ్మత్తుగా పదాలుగా మార్చి
కొమ్మకు పూసిన పూవ్వులా
నా కవితకి ప్రాణం పోస్తుంది
తన వైపే చూస్తూ
దాని లోతేంటో కనుక్కోమంటోంది.

-డా.రానవేయిన రమేశ్

ఊటబావి

కొన్ని నీటి బావులు
తపస్వి ధాటికి
తెల్ల మొహం వేస్తాయి
ఊట బావిలో నీరు
తీసే కొద్ది ఊరుతూనే ఉంటాయి.
కవి హృదయం ఒక ఊటబావి
కవితావిర్భావం కోసం
కవిపడే వేదన
ఎవరికీ అర్థం కాని అరణ్య రోదనే
కవి కలానికి,
గళానికి ఎంత
కవితారసం తాగినా
రసనకు
తృప్తి ప్రాప్తించదు.
అది ఒక తీరని దాహమే.
కవి తప్పక కావాలి
లోకానికి.
కవి హృదయం ఒక ఊట బావి
కవిత్వం అంటే
అక్షరాలు పేర్చడంకాదు
"వాక్యం రసాత్మకం కావ్యం."
అజ్ఞానాన్ని తరిమి వేసి
సుజ్ఞాన తృప్తిని అందించే
తీయని నారికేళ జలం
కవిత్వం.

-డా.సి.వసుంధర

అక్షర గానం

రక్తపు మరకలు తుడిచేయలేనివి
అక్షరాల శక్తి మాత్రం చెరగదు
వాక్కుల ఆయుధం
లోకాన్ని కదిలిస్తుంది!
నిశ్శబ్దపు కోటలు ధ్వంసం చేస్తూ
రాతల పదును
సత్యం వైపు నడిపిస్తుంది!.
భావాల ప్రవాహం
అక్షరాల నృత్యం
కవితా లోకంలో
శాశ్వత చైతన్యం!
హృదయ స్పందన
సమాజ ప్రతిస్పందన
కవితా రూపంలో
అంతరంగం ప్రతిధ్వనిస్తుంది!.
రచనా కళకు
మనసారా వందనం!
కలం కదిలితే
కవిత జన్మిస్తుంది
అన్యాయంపై
తిరుగుబాటు ఆయుధం
అవినీతిని ప్రశ్నించే స్వరం!
రాతల శక్తి అనంతం
అంతర్లీన మార్పుకు మూలం!.

-విజయలక్ష్మి వడ్డేపల్లి

కవితా నీకు వందనం

కవి హృదిలో ఉదయించి
మదిలో చేరి
రాగ రంజితమై
నవ రస మిళితమై
అక్షరాల అల్లికతో
పదాల కూర్పుతో
నేర్పుగా వెలువడే
అపూర్వ భావనే కవిత.
కవితకు కావాలి మనో స్పందన
గల గల పారే సెలయేళ్ళు
పక్షులు కిల కిలారావాలు
ఆల మందల 'అంబా'లు
రేపుతాయి కవి మనోసాగరంలో
అపురూప భావ తరంగాలు
కవితలో ప్రతి పదమూ బాణం
పదునైన కత్తి
సాంఘిక దురాచారాలు రూపు మాపేలా
పని పాపలపై అఘాయిత్యాలు అరికట్టేలా
రైతుల ఆత్మహత్యలు నిరోధించేలా
సాగాలి ముందుకు
నిదురలో
మెలకువ లో నిరంతరం
మెదిలే మనోభావాలే
ఆకలి దప్పులు మరిచి
కవిత్వం రాసేలా పురికొల్పుతాయి
ఒకసారి కవిత్వం మొదలిడితే
జీవితాంతం వీడలేని దుర్బలత
ఎడారిలో ఒయాసిస్సు దొరికినట్లు
కోతికి కొబ్బరికాయ దొరికినట్లు
చేతిలో కలముంటే చాలు
ఎప్పుడైనా ఎక్కడైనా రాసేస్తాడు
కవి, కాగితాలపై కవితలెన్నెన్నో
ఈ దాహం తీరనిది ఎన్నటికీ.

-కోలా సత్యనారాయణ

కవన సీమ

లోలోపలి ఊహలన్ని రూపించే కవనసీమ
నా జీవన భాగ్యమౌతు నడిపించే కవనసీమ!.
అక్షరాల ఆరాధన హృది వనమున ఆలాపన!
పదములతో పరిమళాలు ఒలికించే కవన సీమ!.
దాచుకున్న నవనిధులై దక్షతనే చూపుతాయి!
అనుభూతిని వజ్రంలా మెరిపించే కవన సీమ!
జలపాతంలో ఊర్వశి ఉపమానం లో పేయసి!
కవితాఝరి రసగంగై ప్రవహించే కవన సీమ!
ఉద్యమాల పతాకమే! ఉదయరాగసుధాలహరి!
భవ్యమైన భావుకతల ప్రభవించే కవన సీమ!!.

-ఎం. వి. ఉమాదేవి

పాశం

మాటల మూటల పదలాలిత్యం
పోహళింపుతో ఎగిసిపడే
భావాలు తేనె ఊటలు
వినే మాటలు పాటలు
గుండెగుడిలో గంటలు.
మదిపేర్చు పదాలు
చేతిలో చేరి
కలం నర్తించు
అనగననగ రాగం
చదవ చదవగా
మణిమాణిక్యాలు
విరిసిన మల్లెలు.
నడి వేసవిలో
గుక్కెడు నీరు
చల్లారదు దాహం
పెరుగు తాపం
తవ్వినకొద్దీ చెరువునీరు
మనసుపొరల్లో
దోబూచులాడే అక్షరాలు
అలా అలా సాగుతూ
కవితగా రూపాంతరం
అందరికీ అర్థమయ్యే
భాషశైలి తో
సృజనాత్మక సందేశాత్మక
కవితాతలతలతో
ఉత్సాహంతో రచనలు
పోటీతత్వం పరిశీలన
తపనతో కలం సాగాలి
మొక్కుబడి గా
'తప్పదురా దేవుడా'
భావం వీడాలి.
చదువుతూ రాస్తూ రాస్తూ
ఒయాసిస్సు కన్పడితే రసానందం
ఆత్మానుభూతి
కదిలించే కవిత చరితార్థం
ఇదే దర్పణంలో
నేను నేర్చుకున్న పాఠం.

దప్పిక గొంటిని, దాహంతీర్చవా!

ఇసుకతిన్నెలపై, కొండ రాళ్లపై
కార్చిచ్చు ప్రజ్వరిల్లే ఉష్ణతాపాల
మంచుగడ్డ పదజాలాన్ని
కోమలహృదయాల ప్రేమ గీతాల్ని
కలాన్ని ధనుస్సుగా చేసి
వర్షించని
గర్జించే సాహితీ మేఘాలు
ఎక్కుపెట్టగా
ఎండిన పెదాలు
పొడారిన కంఠాల
దప్పిక చెంది
దాహం తీర్చే నాధుడే లేడా!.
కవిత్వమంటూ
గుట్ట పుట్ట పట్టుకు తిరిగే
నాటు రాతగాళ్ళు
సాహిత్యప్రియుల కొరకు
ఇల్లు గుల్ల చేసుకునే
'ఖాళీ' దాసులు
అశ్రువులా
స్వేదబిందువులా
దప్పికగొన్న
ఆ కవుల దాహం తీర్చగలవా!.
కలాలను
పారకుల కోసం
బండరాళ్లతో అరగదీస్తే,
దప్పికగొన్న ఈ గళానికి
స్వేదబిందువులే గతి.
పట్టు వీడని విక్రమార్కుల్లా
కవితారాధకులు
దప్పికైనా, ఆకలైనా
కృషితో నాస్తి దుర్భిక్షం
కవుల ఆర్తికి
మనమంతా దాసోహం.

-రాజప్ప

కవిత్వ తృష్ణ

అందాల భావవల్లరులు
అంతర్గత శూన్యంలో
ఆటలాడుతుంటే
తుంటరి బుద్ధి
తుది లేని
గాన లహరి సృష్టిస్తే
కొత్తగా జన్మెత్తిన అక్షరాలు
ఆడుతూ పాడుతూ
తీపి తీపి మాటల
కవ్వింపుల
గుంభన భావాల ప్రవాహమైంది
అంతులేని అక్షర జలధి
రూపుగాంచింది భావ కవితగా!.
అనుభూతుల తటాకాలు
ఉప్పొంగే అనుభవాలు
కారుణ్య రూప ధారణం.
కవితా గానాల మధురిమల
మహనీయ సాహిత్య సంగీత
సమారాధన
అంతులేని చింత తీర్చే
కళ్యాణ సరస్వతి.
పదసవ్వడితో
అపురూప గాన గాంధర్వ
సౌలభ్యంతో
గళ మెత్తి గానం చేసేందుకు
శారదా మాత చెంతలో
గానమాలపిస్తూ ఆరాధన.
మనో రంజనం కొసమెరుపులతో
కొసరి కొసరి వడ్డించే రీతి
అనంత దివ్య కవితా హేల
ఆత్మానందం
నిరవధికం!!!.

-కె.కె.తాయారు

ఒక మహా సముద్రం

కాగితంపై పెట్టాలని ఆలోచనతో
మంచి సంకల్పంతో
ఆసక్తితో
సంతృప్తితో
చేతిలో కలం పట్టి
కలం సాగి
కవిత రాయసాగింది.
కవిత్వం ఒక మహా సముద్రమే.
ఎన్ని నీళ్లు తీసుకున్నా
వస్తూనే ఉంటాయి
ఎన్నిఅంశాలపై రాసినా
ఇంకా అంశాలు వస్తూనే ఉంటాయి.
ఒకే అంశం మీద
ఎన్నైనా రాయవచ్చు
ఎన్ని రాసినా
కవికి దాహం తీరదు
రాయమని ఎవ్వరూ చెప్పకపోయినా
రాస్తూనే ఉంటాడు కవి
వినే వాళ్ళు లేకపోయినా
వినిపించాలని ఉంటుంది.

-డాక్టర్ షహనాజ్ బతుల్

తృష్ణ

తీరని తృష్ణ మదిలో
ఎదలో విరిజల్లు
అక్షరాలే విరితావులుగా
పదాలే పూదండలుగా
సృజన ఎంతో
సృష్టి ఎంతో
భావుకత ఎంతో
భావన మరెంతో
యువహృదిలో ప్రేమ తరంగం
మధ్యవయస్సులో లెక్కల గోల
కూడికలు తీసివేతలు
గుణకారాలు భాగహారాలు
ముదిమిలో ముద్దుగా ఆధ్యాత్మికం
ప్రతి సమస్యకు వంపుసొంపులు
ప్రతి సమస్యకు రంగుల వలయాలు
అందరికది సర్వసాధారణం
కవి హృదయానికది విభిన్నం
భిన్నాంకాలు కారణాంకాలు
రవి గాంచని చోటు కవిగాంచు
భాష అతని కూర్పు
భావం అతని ప్రయోగం
ఇరవైనాలుగు గంటలు
ఇరవైనాలుగు ఫ్రేములు
అరవై నాలుగు కళలు
కవి హృదయం అమృతఝరి
సాగుతుంది తీరని తృష్ణలా
నిరంతరం సాగే వాహినిగా
సిరా చుక్కలు అందమైన కవితలై!.

- లక్ష్మారెడ్డి పసుల

సిబిఎన్ పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్లతో నాంది - నారా లోకేష్

అమరావతి, ఏప్రిల్ 2 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతున్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరవరంలో రిలయన్స్ నంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు.

ఈ నందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డి తో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

సిబిజి హబ్ గా మారనున్న కనిగిరి!

ఆంధ్రప్రదేశ్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది.

దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. దీని ద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడప లో 5 లక్షల ఎకరాల భీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సిబిజి ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లా లో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరి లో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సిబిజి ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు గారు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురం ను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడప లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలు కు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లా కు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

సునందామృతం

దండము అంటే కఱ్ఱ. అ పూ పము అంటే పిండివంట, అప్పచ్చి, తినుబండము, పప్ప అనే అర్థాలు ఉన్నాయి.

అప్పచ్చులమూట/ పిండివంట కట్టిన కఱ్ఱను ఎలుక కొరికిందని తెలిసిన తర్వాత దానికి కట్టిన అప్పచ్చులమూటను సైతం ఎలుకే తినివుంటుందని చెప్పడానికి ఎలాంటి సందేహమూ లేదనే అర్థంతో ఈ దండా పూవ న్యాయమును ఉదాహరణగా చెబుతుం టారు.

దీనినే దండా పూవి కా న్యాయము అని కూడా అంటారు.

దీనికి తెలుగులో "నిప్పు లేనిదే పొగ రాదు'' అనే సామెతకు అన్వయించుకోవచ్చు.

ఎందుకంటే అప్పచ్చులమూట ఉన్న కఱ్ఱనే కొరికిన ఎలుక అప్పచ్చుల మూటను కొరకకుండా ఉంటుందా? అంటే ఉండదనే కదా అర్థం.

అలాగే మన చుట్టూ ఉన్న సమాజంలో ఎవరో ఒకరు ఏదో కాని పని చేస్తే ... అది నెమ్మది నెమ్మదిగా ఆనోటా ఈనోటా అంతటా వ్యాపిస్తుంది.ఇంత కాలం అతని పట్ల ఉన్న గౌరవ భావం పోతుంది."నిప్పు లేనిదే పొగ ఎలా వస్తుంది''అనే గుసగుసలు మొదలవుతాయి.

గతంలో అతను ఏవో పొర పాట్లు చేసి తర్వాత ఎంత బుద్ధిగా ఉన్నా,గతం తాలూకూ నీలినీడలు వెంటాడుతూనే ఉంటాయి.అతడిని తెలివిగా అందు లో ఇరికించి గత చరిత్రను చూడ మనే సందర్భాలూ ఉంటాయి. నిజానిజాలు తెలిసేంతవరకు అతడిని దోషిగా ఊహించడం సహజం.

కాబట్టి దోషిగా, దొంగగా ఒకసారి ముద్ర పడిన తర్వాత అది అంత త్వర గా పోదు అనే అర్థంతో ఈ దండా పూప న్యాయ మును ఉదాహరణగా చెప్పు కోవచ్చు.

దండాపూప న్యాయము

జీవితంలో ఎన్ని మంచి పనులు చేసినా ఒకే ఒక్క తప్పు, పొంపాటు వల్లో లేదా అపోహ వల్లనో అప్పటి వరకు చేసిన మంచి అంతా పోయి దోషిగా నిలబడి అందరి నోళ్ళలో నానాల్సి వస్తుంది. నిజం నిలకడ మీద తెలిసే దాకా చేయని తప్పుకు శిక్ష మాత్రం పడాల్సి వస్తుంది.ఇలా రెండు విధాలుగా ఈ "దండాపూప న్యాయ ము"ను ఉదహరించడం పరిపాటి.

-పురిమళ్ల సునంద
9441815722



శుభాలనివ్వు

చెమ్మంతులారే చైత్రమా, చెలిమిని తెచ్చే చైత్రమా!
వెన్నెల సాగే వీధులలో, వేణువు మోగే చైత్రమా!.
పచ్చదనం నిండే పొలములలో, పూల పరిమళం పూసేను,
కొమ్మలు కొత్తగ పెరిగిన వేళ, కోయిల పాటలు ఊసేను!.
పెంగులుకొచ్చెను తెరువుల గుండా, పరవళ్లు తొక్కే పరవశమై,
గాలి ముద్దాడె చెట్టును తాకి, గానముగ మారె గానమై!
తెరచిన గుబ్బలు తేనెలను నూరే, తుళ్లి తుళ్లి చేరె తోటలో,
ముగ్గురి గుండెల్లో మురిపాలు నింపే, మధురిమ నింపె గూటిలో!
రంగవల్లు వలిచే మడిలోన, రంగుల హోమము జేసినవి,
దీప్తిగ సాగే వెలుగుల వెంటే, దివ్య రాగమై చేరినవి!
చిగురొలకే చెట్టుల వెలదీ, చిలిపి తుళ్లాట కలిగినవి,
నగువులు నింపిన నవ వసంతం, నూతన నృత్యమై మారినవి!
సొగసైన చైత్రం రసముగ జాడించు, సునామిన సృష్టించు గానమై,
గాలులు గీతాల మౌనము పాడించు, గంభీర నాదమై మిద్దెలపై!
ఓ చైత్రమా! నీ ఒడిలో మేం, ఓలలు ఊగేను ఉత్సాహమై,
ఆనంద గీతాల మదిలో ముడిచే, అమృతధారల ఉల్లాసమై!
స్వాగతం నీకు స్వాగతం మమ్ము, సంతోష సేద్యము సాగదీసి,
చల్లదనం నింపి చిగురొలకించి, చరిత గాథలను నూరదీసి!
చైత్రమా స్వాగతం నీకెన్నడూ, చైతన్య జాడల మాకందగ,
ప్రేమల ముంగిలి వెలుగుల నింపి, పరవశ మంజుల నూతనమై!.

-డా.భరద్వాజ రావినూతల
కొత్తపట్నం

కొత్త ఆశల ఉగాదితో

చైత్రమా సుస్వాగతం
శిశిరాలు గతకాలపు
నిరాశల పండుటాకులను
రాల్చేసుకుని
కొత్త పల్లవుల చివురులు తొడిగి
రంగు రంగుల విరులు వర్ణాల
వసంతాల కేళీలాడుతూ
నిను స్వాగతిస్తున్నాయి.
గున్నమావి గుబురుల
దాగి లేచివురుల పల్లవులు
మేస్తూ కోయిలమ్మలు
నూతన వత్సర రాకకి
ఉత్సాహంగా రాగాలు తీస్తున్నాయి
చిలుకమ్మలు పలుకు తేనెల
మధురాల పిలుపులతో
వన మయూరాలు
కులుకు నడకల నాట్యాలతో
వనమంతా సందడి చేస్తూ.
మల్లెలు,మొల్లలు పందిరినిండా
మాలలల్లుకుని, బుట్టలనిండాచేరి
గోదారి ఒడిలో నావలెక్కి
భద్రాద్రి సీతారాముల కల్యాణ
వేడుకకు వడివడిగా
కదలిరమ్మని చైత్రామా నిను
సందడి చేయమని
వేడుకుంటున్నాయి.

-కొలచన విజయ భారతి
హైదరాబాద్

తెలుగు సంవత్సర తొలి మాసం

తెలుగు సంవత్సరానికి తొలి మాసం
వసంత ఋతువుకు స్వాగత మాసం
పౌర్ణమిన చంద్రునితో కూడిన నక్షత్రం
ఆ మాసానికి అందించు తన నామం.
చైత్రమాస పౌర్ణమిన శశి చేరు చిత్ర నక్షత్రం
అందుకే ఈ మాసానికి చైత్రమన్న నామం
చైత్రమాసం పలుకు చలికి వీడ్కోలు వచనం
సులివెచ్చని వాతావరణానికది స్వాగత వాక్యం.
చెట్లు చిగురించి పూతపూసే కాలం
మల్లెలు విరబూసే సమయం
పక్షులు కొత్త ఈకలు తొడిగే కాలం
కమ్మని కోయిల కుహూ కుహూ గానం
తొలగు చలి తెచ్చిన మందగోడితనం
వెచ్చని వాతావరణంతో దేహానికి ఉత్సాహం.
కొత్త పంటలు ఇల్లు చేరే తరుణం
వేపపూత, కొత్త చింత, కొత్త బెల్లం
చెరకు, మామిడి లభ్యమయ్యే కాలం
కొత్త పనుల శ్రీకారానికి శుభ తరుణం
చైత్రమాసారంభాన ఉగాది పండుగ సంబరం
తెలుగు వారికి అనాదిగా వస్తున్న ఆచారం.
వేదాలను రక్షింప శ్రీహరి దాల్చె మత్స్యావతారం
అది చైత్రమాస పౌర్ణమి నాటి శుభముహూర్తం.
మరాఠీల గుడిపడ్వా, తమిళనాట పుత్తాండు
మళయాళీల విషు, సిక్కు సోదరుల వైశాఖీ
బెంగాలీ బాబుల పొయ్‌లా బైశాఖ్ లు
చైత్రమాస పౌర్ణమికి పలికే స్వాగతాలే.



వసంతమా సుస్వాగతం

చైత్రమాసమా నీకు స్వాగతం
ఓ నవవసంతమా నీకు సుస్వాగతం
నూతన సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సరమా నీకు శుభ స్వాగతం.
పచ్చ పచ్చని మామిడి తోరణాలతో
విచ్చుకున్న విరుల హారాల తోరణాలతో
నవ్య కాంతుల రంగురంగుల సుమ హారాలతో
చైత్రమాసమా నీకు స్వాగతం.
షడ్రుచుల ఉగాది ఊరిస్తూ వస్తుంది
ఊరురా ఉగాది వేడుకలు ఊపందుకుంటున్నవి
శ్రీరామనవమి వేడుకలకు శ్రీకారం చుట్టినారపుడే
భద్రాచలంలో సీతారాముల కళ్యాణానికి
సర్వం సిద్ధమవుతోంది ఇప్పుడే.
శ్రీరామనవమి నవరాత్రుల ఉత్సవాలిక
రమ్యంగా జరిపించుటకు సమాయత్తమవుతున్నారు
అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణము జరుగుతుందిక
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది వేడుకలు
ఊబందుకునే వేళ్ళ వచ్చిందిక.
కోయిలమ్మ కుహూ కుహూ రాగాలతో
అలరిస్తుంది ఇక అందరిని
నూతన శోభలతో ప్రకృతి మాత
పచ్చదనం పులిముకుంటుందిక
చలిపులి మాయమై ఉక్క పోత ఉరిమి చూడునింక.
చైత్రమాసమా నీకు స్వాగతం
నవ వసంతమా నీకు శుభ స్వాగతం

-అక్కి నర్సింలు గౌడ్
రంగారెడ్డి జిల్లా

భారీ నౌకలో 200 మందికి నోరో వైరస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:అమెరికాలో పర్యటనకు బయలుదేరిన ఓ భారీ నౌకలో నోరో వైరస్ కలకలం రేగింది. దాదాపు 200మందికి పైగా ఈ వైరస్ బారిన పడ్డారని తేలింది. సౌతాంప్టన్ నుంచి బయలుదేరిన 'క్వీన్ మేరీ 2' నౌకలో ఈ పరిస్థితి తలెత్తింది. మార్గమధ్యలో ఈ నౌక న్యూయార్క్ చేరుకున్న తర్వాత ప్రయాణికులకు నోరో వైరస్ సోకిన విషయాన్ని వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో బాధితులకు చికిత్స అందించడంతో పాటు నౌకను పూర్తిగా శానిటైజ్ చేసినట్లు వెల్లడించారు.

నౌకలోని యాత్రికులకు వైరస్ సోకిన విషయాన్ని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ధ్రువీకరించినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. ఈ పర్యాటక నౌక మార్చి 8న 2,538 మంది టూరిస్టులు, 1,232 మంది సిబ్బందితో సౌతాంప్టన్ నుంచి తూర్పు కరేబియన్ దీవులకు బయలుదేరింది. మార్చి 18న న్యూయార్క్ లో ఆగింది. అప్పటికే పలువురు ప్రయాణికులు అస్వస్థతకు గురికావడంతో వైద్యులు వారిని పరీక్షించారు. వైద్య పరీక్షలలో 224 మంది ప్రయాణికులు, 17 మంది సిబ్బంది నోరో వైరస్ బారినపడినట్లు నిర్ధారించారు.

బాధితులకు చికిత్స అందించి, మిగ